నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర
సూర్య
బుధవారం
29-11-2023
పేజీలు 10
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



## ఓటర్ల జాబితాలో చిన్న తప్పు దొర్లడానికి వీలు లేదు

**అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించాలి**

**-స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ జె. శ్యామలరావు**




**విశాఖపట్టణం, నవంబర్ 28, మేజర్‌న్యూస్ :** ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఆదేశాలను అనుసరిస్తూ అత్యంత కచ్చితమైన వివరాలతో కూడిన ఓటర్ల జాబితాను రూపొందించాలని, చిన్నపాటి తప్పు కూడా దొర్లకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, విశాఖ జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు జె. శ్యామలరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024లో భాగంగా ఆయన మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జునతో కలిసి ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి ఆరా తీశారు. భవిష్యత్తులో అనుసరించాల్సిన విధానాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. సమావేశంలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలో అమలు చేసిన విధానాలు, సాధించిన ఫలితాల గురించి జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున వివరించారు. యువ ఓటర్ల చేరిక, డెడ్ ఓటర్ల తొలగింపు తదితర అంశాలను ప్రస్తావించారు. ఈపీ రేషియో, జెండర్ రేషియో గురించి తెలిపారు. ఇప్పటి వరకు ఐదు లక్షలకు పైచిలుకు క్లెయిమ్స్ ను పరిష్కరించామని పేర్కొన్నారు. జిల్లాలోని ఓటర్ల జాబితా వివరాలను పీపీటీ ద్వారా పరిశీలకులకు వివరించారు. ప్రతి నెలా మొదటి శని, ఆదివారాల్లో ప్రత్యేక క్యాంపైన్లు పెట్టి ఓటర్లను చైతన్య పరుస్తున్నామని, కొత్త ఓటర్లను చేరుస్తున్నామని వెల్లడించారు. జిల్లా స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు ప్రత్యేకమిగతా 2లో

## హెూటళ్ళపై విజిలెన్స్ దాడులు



**విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** నగరంలోని పలు హెూటళ్లపై విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడులు చేశారు. నాణ్యతల ేకుండా, నిల్వ ఉన్న పదార్థాలను వినియోగదారులకు వడ్డిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో దాడులు చేస్తున్నట్టు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అదనపు ఎస్ పి.స్వరూప రాణి అన్నారు. మంగళవారం ఉదయం స్వరూప రాణి తన బృందంతో కలిసి నగర నడిబొడ్డున జగదాంబ సెంటర్లో గల హేలాపురిపై దాడి చేశారు. కిచెన్లో రెండు రోజుల క్రితం మిగతా 2లో

## సీనియర్ సిటిజన్ల ఫిర్యాదులపై
# విశాఖ సీపీ కారుణ్యం

**బాధితుల ఇంటికి వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి**



**విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:**విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ ఓ గొప్ప పని చేశారు. 'స్పందన' ద్వారా వస్తున్న ఫిర్యాదుల్లో వాస్తవాలని మరింత లోతుగా తెలుకునేందుకు క్షేత్ర స్థాయిలో రంగంలోకి దిగారు. ముఖ్య0గా వృద్ధులు అని కూడా చూడకుండా కుటుంబ సభ్యులు, ఇతర బంధువులు వారిని నిర్లక్ష్యంగా చూడడం, ఆస్తుల విషయంలో బయటకు నెట్టేస్తున్న సంఘటనల్ని సీపీ రవిశంకర్ సీరియస్ గా తీసుకున్నారు. మొన్న సోమవారం నిర్వహించిన స్పందన అర్జీల్లో ఆయనకు 56 ఫిర్యాదులు అందగా వాటిలో నాలుగు ఫిర్యాదుల్ని చూసి సీపీ కంటతడి పెట్టుకున్నారు. బాధితులకు అవకాశం ఉన్నంత మేరకు స్వయ0గా సాయం చేసేందుకు సిద్ధమయ్యారు. బాధితులు నగరంలో ఎక్కడెక్కడ ఉంటున్నారో తెల్సుకుని ఆయనే స్వయంగా వారి ఇంటికి వెళ్లారు. స్థానికులు, బాధితుల ద్వారా వ్యక్తిగతంగా కూడా మరిన్ని వివరాలు తెలుసుకోగలిగారు. జిల్లా అదనపు మేజిస్ట్రేట్ స్థాయిలో, త్వరలో డీజీపీ కానున్న డాక్టర్ రవిశంకరే తమ ఇళ్ల వద్దకు వచ్చి వివరాలు సేకరించడాన్ని బాధితులు ఆనందించారు. ఆర్.ఆర్ వెంకటాపురం, రామజోగిపేట తదితర ప్రాంతాలకు స్థానిక సిబ్బందితో కలిసి వెళ్లి బాధితుల్ని పరామర్శించడం నగరంలోనూ చర్చనీయాంశమైంది. వృద్ధుల సమస్యల్ని త్వరిత గతిన పరిష్కరించాలని స్థానిక పోలీసుల్ని ఆదేశించారు. ఆర్.ఆర్ వెంకటాపురం సమీప కృష్ణా నగర్ కు చెందిన 79ఏళ్ల వయస్సున్న వృద్ధుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వృద్ధుడు తన కుమారుడి వద్ద ఉంటున్నారు. ఆస్తుల విషయమై అంతా తనకే రాసివ్వాలని తరచూ తన తండ్రిని కొడుకు వేధిస్తున్నాడు. ఇంటినుంచి గెంటేయడంతో కొన్నాళ్ళు కుమార్తెల వద్దే ఉన్నాడు. ఆ తర్వాత మళ్ళీ ఇంటికి తీసుకువెళ్లిన కొడుకు గతంలాగే మళ్లీ వేధించాడు. భోజనం కూడా సరిగా పెట్టేవాడు కాదు. అంతే కాకుండా భార్య సహాయంతో వృద్ధుడి వద్ద ఉన్న బంగారం, డబ్బు లాక్కుని బయటకు తోసేశారు. ప్రశ్న0చిన వృద్ధుడి కుమార్తెల్ని కూడా బెదిరించారు. దీంతో సీపీ న్యాయపరంగా బాధితుడికి సాయం చేసేందుకు ప్రయత్నించారు. అరిలోవకు చెందిన 70ఏళ్ల మిగతా 2లో

# 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన

## రూ.98.57 కోట్ల వ్యయంతో మాధవధార వద్ద నిర్మాణం



**విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్ :** విశాఖ నగర పరిధిలోని మాధవధార వద్ద సుమారు రూ.98.57 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన 132/33 కిలోవాట్ల విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి శంకుస్థాపన చేశారు. తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చ్యువల్ విధానంలో మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్థానిక మాధవధార వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని నగర మేయర్ జి. హరివెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఇ. పృథ్వీతేజ్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ గృహ అవసరాలకు తగిన విద్యుత్ ను అందించడమే కాకుండా ఐఎన్ఎస్ డేగా, పాస్ పోర్ట్ కార్యాలయం, విమానాశ్రయం, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్లకు విద్యుత్ పంపిణీ చేస్తుందన్నారు. ప్రస్తుత నెట్వర్కు వోల్టేజ్ సామర్థ్యం, విద్యుత్ విశ్వసనీయతను పెంచడానికి 132/33 కేవీ సబ్ స్టేషన్‌ను మిగతా 2లో

# జ్యోతిబా పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

## ఘనంగా జ్యోతిబా పూలే వర్ధంతి

## ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి



**విజయనగరం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** బడుగు వర్గాల ఆశా జ్యోతి, సమాజాభివృద్ధికి ఆద్యుడు అయిన జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి పిలుపునిచ్చారు. జ్యోతిబా పూలే 133 వ వర్ధంతిని కలెక్టరేట్ వద్ద ఘన%గా%గా నిర్వహించారు. జ్యోతిబా పూలే కూడలి వద్ద నున్న జ్యోతిబా పూలే, వారి సతీమణి సావిత్రీ బాయి పూలే విగ్రహాలకు ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పూల మాలలతో అలంకరించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే మహిళా విద్యాభ్యాసం కోసం కృషి చేస్తూ సామజిక మార్పుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. జ్యోతిబా పూలే, వారి సతీమణి భౌతికంగా లేనప్పటికీ వారి ఆశయాలకు , ఆలోచనలకూ ప్రతిరూపంగా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు కనపడుతున్నాయని పేర్కొన్నారు. బి.సి. నాయాకుల ఆకాంక్ష మేరకు ఇద్దరి విగ్రహాలను ఒకే చోట ఏర్పాటు చేసి , ఆ కూడలికి జ్యోతి బా కూడలిగా పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. వారి ఆశయ సాధనకు ప్రభుత్వం నిరంతర కృషి చేస్తోందని అన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల వారంతా అభివృద్ధి చెందాలని పూలే ఆనాడే భావించారని, వారి ఆశయాల మేరకు నేడు క్షేత్ర స్థాయి లో బి.సి. లను అభివృద్ధి చేయడానికి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పాటు పడుతున్నారని తెలిపారు. బి సి లకు రాజ్యాధికారాన్ని ఇవ్వడం ద్వారా వారిని ఉన్నతంగా ఎదిగేలా చేయవచ్చని భావించి వారికీ అనేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసి పదవులను ఇచ్చారని తెలిపారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ మహిళల, దళితుల, అట్టడుగు వర్గాల వారి స్థితి గతులను మార్చాలని భావించిన పూలే భార్యా భర్తలు కలసి చదువుకు అత్యంత ప్రాముఖ్యత నిచ్చారని అన్నారు. తొలుత తన కుటుంభ సభ్యులకే చదువు చెప్పి తదుపరి ఒక పాఠశాలను ఏర్పాటు చేసి మహిళలకు విద్యనూ బోధించారని, తద్వారా మహిళా సాధికారతకు ఆనాడే తొలి అడుగు వేసారని తెలిపారు. సమాజం లో ఎంతో మార్పు జరిగినప్పటికీ ఇంకను ఎంతో సాధించవలసి ఉందని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశం లో నగర మేయర్ వి. విజయలక్ష్మి, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి కిడారి సందీప్, బి.సి కార్పొరేషన్ ఈ.డి పెంటోజీ మిగతా 2లో

## దొంగే దొంగా.. దొంగా... అన్నట్లు!

**-డేటా చౌర్యం వారికి అలవాటే.**

**-టిడిపి తీరుపై కృష్ణదాస్ ఫైర్**



**నరసన్నపేట,నవంబర్28, మేజర్ న్యూస్ :**ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు జరిగాయంటూ టిడిపి నేతలు గగ్గోలు పెడుతుంటే దొంగే దొంగా.. దొంగా..! అన్నట్లు ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ జిల్లా టిడిపి నేతలపై ఫైర్ అయ్యారు. వ్యవస్థలను మేనేజ్ చేయడం, ఓటర్ల జాబితాలను తారుమారు చేయడం టిడిపికి అలవాటని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన విమర్శిం చారు. 'సేవా మిత్ర : యాప్ ఉపయోగించి 2017లో ఆ పార్టీ ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి, లక్షల మంది ఓట్లను తొలగించి, పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడిందని, దానిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు కూడా విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా మిగతా 2లో

# ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

**సెక్టర్ అధికారులదే ఎన్నికల్లో కీలక పాత్ర-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



పార్వతీపురం,నవంబర్28(మేజర్‌న్యూస్)రాష్ట్రంలో వచ్చే ఏడాది మొదటి సెషన్ లో జరగబోయే సాధారణ ఎన్నికలు పరంగా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జరిగే విధంగా సెక్టార్ అధికారులు, సెక్టర్ పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి సజావుగా ముగిసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో సెక్టర్ అధికారులదే కీలక పాత్ర అని గుర్తించి ఇతర అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు పోవాలని సూచించారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో పాలకొండ నియోజకవర్గ పరిధిలోని సెక్టార్ అధికారులతోనూ పోలీసులతో ఎన్నికల శిక్షణ అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల జిల్లా శిక్షణ అధికారిగా జి కేశవ నాయుడు ఎన్నికల ప్రక్రియలో అధికారుల పాత్ర పై విస్పష్టంగా వివరించారు. ఆలస్యం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పారదర్శకంగా విధి నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమస్య ఆత్మక, అతి సమస్య ఆత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాలు వాటి పరిధిలోని గ్రామాలను గత అనుభవాల దృష్ట్యా ముందస్తుగానే గుర్తించి వాటికి గల మూల కారణాలపై ఆరాధిసి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లు ఎక్కడ భయభ్రాంతులకు గురికాకుండా ధైర్యంగా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా కృషి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధి గ్రామాల్లో మావోలు రౌడీలు ఇతరత్రా శక్తుల ప్రమేయం లేకుండా ప్రశాంత వాతావరణం కలిగే విధంగా చూడాలని ఒక వర్గాన్ని ఉద్దేశం పూర్వకంగా లక్ష్యం చేయడమంటే చర్యలను నివారించాలని ఏ పార్టీలు కూడా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా లేకుండా స్వేచ్ఛ వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అధికారులు అప్రమత్తంగా ఉండి పారదర్శక పోలింగ్కు తావు ఇవ్వాలని తెలిపారు. జెసి గోవిందరావు మాట్లాడుతూ ఎన్నికల నిబంధన వల్ల మేరకు అధికారులు విధుల్లో ఆలస్యం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలు

**అనర్హులను తొలగించాలంటూ ఫిర్యాదు**

**ఓటర్ల జాబితా పరిశీలకులు శ్యామల రావును కలిసిన టీడీపీ నేతల**

**విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్ :**ఓటర్ల జాబితాలో అవకతవకలను సరి చేయా ల్సిం దిగా టీడీపీ నేతలు కోరారు. నగరంలోని అన్ని నియోజక వర్గా ల్లోనూ దాదాపు అవకతవక లున్నా యని ఫిర్యాదు చేశారు. మంగళ వారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓటర్ల జాబితా పరిశీలకులు జే శ్యామల రావును కలిసి ఓటర్ల జాబితా అవకతవకలపై లేఖను అందజేశారు. ప్రధానంగా విశాఖ తూర్పు, ఉత్తర నియోజక వర్గాల్లో భారీ ఎత్తున అవకతవకలు జరిగినట్టు గుర్తించామన్నారు. ఈ అవకతవకలను సరి చేసేందుకు మిగతా 2లో

## 86వ వార్డులో అక్రమ నిర్మాణాలు జోరు

**- జీవీఎంసీ సిబ్బందికి కనిపించని నిర్మాణాలు**

**-టౌన్ ప్లానింగ్ అధికారుల మార్పుతో అక్రమ నిర్మాణంపై చర్యలు శూన్యం**



**గాజువాక, నవంబర్ 28, మేజర్ న్యూస్:**జీవీఎంసీ 86వ వార్డులో అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. కూర్మాన్న పాలెం నుంచి దువ్వాడ వెళ్లే దారిలో అడుగుకి ఒక అక్రమ, అనుమతి లేని నిర్మాణం జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. సెల్లార్ల అక్రమ నిర్మాణానికి అడ్డాగా నిల్చింది. రెసిడెన్సీయల్ ప్లాన్ తీసుకొని కమర్షి యల్ నిర్మాణాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఏపీ ఈపీడీసీ ఎల్ వడ్లపూడి ఏఈకి లోకాయుక్త ఆదేశాలను బేఖాతర్ చేసేశారు. ఎలక్ట్రికల్ పవర్ సప్లై ఇవ్వకూడ ద నే ఆదేశాలున్నా కూడా ఇష్టానుసారంగా కనెక్షన్లు ఇవ్వడం కొస మెరుపు. గాజువాక జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు మారడంతో ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవడం లేదన్న వాదనలో గట్టిగా వినిపిస్తున్న. సాక్షాత్తు జీవీఎంసీ కమిషనర్ ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక బృందానికి మెయిన్ రోడ్ లోనే నిర్మిస్తున్న ఈ అక్రమ నిర్మాణం కనిపించకపోవడంపై పలు అనుమానాలకు తావు తీస్తుంది. పట్టణ ప్రణాళిక అధికారులు చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ మిగతా 2లో

## ఖచ్చితమైన జాబితా తయారు చేస్తాం

**రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఓటర్ల జాబితా పరిశీలకులు జె. శ్యామలరావు**




**శ్రీకాకుళం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఓటర్ల జాబితా పరిశీలకులు జె. శ్యామలరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రాఫ్ట్ పబ్లికేషన్ రోజు నుంచి ఇప్పటివరకు ఓటర్ల జాబితా సవరణలో తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన పలు సమస్యలను నమోదు చేసుకుని, లిఖితపూర్వకంగా . సమర్పించిన వినతులను మిగతా 2లో

## 220 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన సిఎం

**రూ.179 కోట్ల వ్యయంతో వేణుగోపాల పురం వద్ద నిర్మాణం**

**అభివృద్ధికి దోహదం**

**: డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి**



**విజయనగరంబ్యూరో, నవంబరు 28,మేజర్‌న్యూస్:** విజయనగరం మండలం వేణుగోపాలపురం వద్ద సుమారు రూ.179 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన 220/132/33 కిలోవాట్ల విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి శంకుస్థాపన చేశారు. సిఎం తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్థానిక ఒంటితాడి అగ్రహారం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా వివిధ రకాల విద్యుత్ సమస్యలు పరిష్కరించబడతాయి. రైతులకు, పారిశ్రామిక, వాణిజ్య, గృహ అవసరాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా జరుగుతుంది. ముఖ్యంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ మిగతా 2లో

## ఓటర్ల జాబితాలో చిన్న తప్పు దొర్లడానికి వీలు లేదు

(మొదటి పేజీ తరువాయి)

శిక్షణ శిబిరాలు పెట్టి ప్రతి అంశంపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ, ఓటర్ల జాబితా పరిశీలకులు జె. శ్యామలరావు పలు అంశాలపై స్పందించారు. కచ్చితమైన జాబితా రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ ప్రక్రియలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతగా పని చేయాలని నిర్దేశించారు. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో విశాఖపట్టణం జిల్లాకు ప్రత్యేకత ఉందని అందరి దృష్టి దీనిపైనే ఉంటుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేసి అత్యంత కచ్చితమైన ముసాయిదా జాబితాను రూపొందించాలని చెప్పారు. డిసెంబరు మాసంలో కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఉన్నతాధికారులు రానున్నారని అప్పటికి అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకర వాతావరణంలో పని చేస్తూ పారదర్శకతతో కూడిన జాబితా తయారీలో అందరూ భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు తు.చ. తప్పకుండా పాటించాలని పరిశీలకులు జె. శ్యామలరావు సూచించారు. ప్రతి అంశాన్నీ ఎన్నికల కమిషన్ క్షుణ్ణంగా పరిశీలిస్తుందని అందరూ జాగరూకత వహించాలని చెప్పారు. చేస్తున్న ప్రతి పనికీ రికార్డు మెయింటైన్ చేయాలన్నారు. చేసే పనిపై స్పష్టత, అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపులో పారదర్శక విధానాలు పాటించాలని, ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చే ఫిర్యాదులకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. బీఎల్వోలకు ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, విభిన్నంగా ఆలోచిస్తూ ఉత్సాహంగా పని చేయాలని హితవు పలికారు. జాబితా రూపకల్పనలో తప్పులు జరిగితే ఈఆర్వోలే బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని పరిశీలకులు స్పష్టం చేశారు. కింది స్థాయి సిబ్బందికి ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించి అన్ని అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని చెప్పారు.ప్రత్యేక క్యాంపులు పెట్టి మరింత మంది యువ ఓటర్లకు అవకాశం కల్పించాలని ఓటర్ల జాబితా పరిశీలకులు జె. శ్యామలరావు సూచించారు. కళాశాల్లో చదివే విద్యార్థుల వివరాలను సేకరించి వారందరికీ ఓట్లు ఉన్నాయో లేదో పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రత్యేక హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని, ప్రతి సమస్యకూ నాణ్యమైన పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో కె. మోహన్ కుమార్, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర రెడ్డి, ఈఆర్వోలు లక్ష్మారెడ్డి, అఖిల, రామ్మోహన్ రావు, మూర్తి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ పాల్ కిరణ్, ఏఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## హొటళ్ళపై విజిలెన్స్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

వండి ఉంచిన పలు పదార్థాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బంది ఆ నిల్వ ఉంచిన పదార్థాలను వేడి చేసి కస్టమర్లకు వడ్డిస్తున్న విధానాన్ని గమనించారు. అదేవిధంగా మధురవాడలోని జి షాన్ రెస్టారెంట్‌లో కూడా ఇదేవిధంగా అమ్మకాలు జరుపుతుండడాన్ని దాడులు చేసి పరిశీలించి ఆమె నిలిపి వేశారు. ఈ రెండు హెూటళ్లలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సీజ్‌చేసి ఫుడ్ క్వాలిటీ కంట్రోల్ విభాగానికి పంపించి, హెూటళ్లయజమానులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్వరూపరాణి తెలిపారు. ఫుడ్ క్వాలిటీ కంట్రోల్ నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు.

### 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించాలని వివిధ శాఖల అధికారులు కోరారన్నారు. భవిష్యత్ లో పెరగనున్న గృహ అవసరాలకు తగిన విద్యుత్ తొ పాటు ప్రతిపాదనలో ఉన్న మెట్రో రైలు మొదలైన వాటికి నిరంతర విద్యుత్ ఇవ్వడానికి 132/33 కేవీ సబ్ స్టేషన్‌ను నిర్మించాలని ప్రతిపాదించిందన్నారు. దీనికోసం అధికారులు 33/11 సబ్ స్టేషన్ పక్కనే స్థలాన్ని 132/33 సబ్ స్టేషన్ నిర్మాణం కోసం కేటాయించారన్నారు. అందులో భాగంగా 132/33 నిర్మాణం కోసం రూ.98.57 కోట్ల మొత్తానికి ఆమోదం తెలిపిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్, ఏపీ ట్రాన్స్‌కో పర్యవేక్షక ఇంజినీర్లు, పలువురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యుటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

### జ్యోతిబా పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రావు, ఉత్తరాంధ్ర బి.సి సంఘ నాయకులూ ముద్దాడ మధు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నడిపెన శ్రీనివాసరావు, అప్పారావు, గదుల సత్యాలత, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి బుజ్జి ,బోయ, రజక, బలిజ,కాపు, వెలమ మత్స్యకార, నాయీ బ్రాహ్మణ, ఏత తదితర కార్పొరేషన్ల డైరెక్టర్లు, పలు బీసీ సంఘాల నాయకులూ, ప్రతినిధులు పాల్గొన్నారు

## దొంగే దొంగా.. దొంగా... అన్నట్లు!

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీయే మరోసారి ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తూ, మొబైల్ కు వచ్చే ఓటీపీ లను సైతం అడుగుతున్నారని, ఇవ్వకపోతే దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని అన్నారు. బోగస్ ఓట్లు, దొంగ ఓట్ల సంస్కృతి టిడిపి వారిదేనని, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నదే తమ అభిమతమని, ఆ దిశగా కృషి చేస్తున్న రాష్ట్రంలోని ఎన్నికల యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కృష్ణదాస్ ఆ ప్రకటనలో తెలియజేశారు.

## ఖచ్చితమైన జాబితా తయారు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

తీసుకున్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, అత్యంత పారదర్శకంగా జాబితాలను తయారు చేస్తామని హామీ ఇచ్చారు. టి.డి.పి ప్రతినిధి కూన రవి కుమార్ మాట్లాడుతూ కొన్ని చనిపోయిన వారి ఓట్లు, డబల్ ఎంట్రీల తొలగింపు చేపట్టాలని, కొత్త ఓటర్ల నమోదు జాబితాలను తమకు అందజేయాలని సూచించారు. బిజెపి ప్రతినిధులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, చల్లా వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ సూపర్ సీనియర్ సిటిజన్లకు ఓటర్ల జాబితాలో ప్రత్యేక గుర్తింపు మార్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రౌతు శంకర రావు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా పట్ల తమకు ఎటువంటి అభ్యంతరాలు లేవని, పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల సమన్వయంతో నమోదు ప్రకీయ జరుగుతోందని, ప్రతీ వారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ సమావేశాలు నిర్వహించి వారి సూచనలు సలహాలు పరిగణలోనికి తీసుకువడం జరుగుతుందన్నారు.సి.పి.ఎం ప్రతినిధి డి గోవింద రావు, కాంగ్రెస్ ప్రతినిధి గోవింద మల్లిబాబు, ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందాలం అశోక్, మాజీ ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, కలమట వెంకటరమణ, గుండ లక్ష్మీదేవి తదితరులు తమ తమ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాలో సమస్యలను తెలిపారు. ఈ సమావేశాల్లో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టరేట్ రాఘవేంద్ర మీనా, ఇంచార్జ్ డిఆర్ఓ జయదేవి, శ్రీకాకుళం, పలాస ఆర్డిఓలు సిహెచ్ రంగయ్య, భరత్ నాయక్ పాల్గొన్నారు.

## 86వ వార్డులో అక్రమ నిర్మాణాలు జోరు



(మొదటి పేజీ తరువాయి)

సచివాలయం ప్లానింగ్ అధికారులు మాత్రం ఆ బిల్డింగ్ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఈ అక్రమ నిర్మాణం పై ఇప్పటికే పలు మారులు ఫిర్యాదులు చేసినప్పటికీ సచివాలయం ప్లానింగ్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ వార్డులో రాజకీయ పలుకుబడితో అక్రమ అనుమతి లేని నిర్మాణాలు నిర్మిస్తున్నారని అందుకే ఆ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గంలో రాజకీయ ఒత్తులు కారణంగానే అధికారులు అక్రమా నిర్మాణాలకు వత్తసు పలుకుతున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేని వారిపై కమీషనర్ దృష్టిసారించి చర్యలు తీసుకోవాలి అని స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

### 220 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన సిఎం

(మొదటి పేజీ తరువాయి)

సరఫరాకు ఈ సబ్ స్టేషన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సబ్‌స్టేషన్ వల్ల విజయనగరం, గజపతినగరం, బొండపల్లి, నెల్లిమర్ల, గుర్ల, గరివిడి మండలాలకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేయడమే కాకుండా, లో వోల్టేజీ సమస్య పరిష్కరించబడుతుంది. భవిష్యత్తులో రాబోయే పరిశ్రమలకు కూడా ఇది ఉపకరిస్తుంది. దీనిద్వారా గరివిడి ఉప కేంద్రానికి నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడమే కాకుండా, పెందుర్తి ఉపకేంద్రాలకు ప్రత్యామ్నాయంగా మారుతుంది.

అభివృద్ధికి దోహదం

డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఈ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం పూర్తి అయితే, వ్యవసాయానికి పగటిపూటే 9 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని రాష్ట్ర శాసనసభ డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి విద్యుత్ సబ్ స్టేషన్లకు, సోలార్ విద్యుత్ ప్లాంట్లకు శంకుస్థాపన చేయడం రాష్ట్రానికి శుభపరిణామంగా పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఇంది ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వేణుగోపాలపురం వద్ద నిర్మించ దలపెట్టిన 220 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ జిల్లా అభివృద్ధికి మేలుమలుపుగా పేర్కొన్నారు. వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక, గృహ అవసరాలు తీరడమే కాకుండా వేసవిలో కూడా విద్యుత్ సమస్యలు ఉండవని చెప్పారు. జిల్లా అధికార యంత్రాంగం జిల్లా అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తోందని ఈ సందర్భంగా కోలగట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం కార్పొరేషన్ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యుటీ మేయర్ లయా యాదవ్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎల్ఎన్ రాజు, మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ కెవి సూర్యనారాయణరాజు, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఈ ఎం.లక్ష్మణరావు, ఎపి ట్రాన్స్‌కో ఎస్ఈ బి.కోటేశ్వరరావు, పలువురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యుటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఈలు, విద్యుత్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నించాల్సిందిగా అభ్యర్ధించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి , జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి కోరాడ రాజబాబు తదితరులు ఎన్నికల ఓటర్ల జాబితా పరిశీలకులను కలిసిన వారిలో ఉన్నారు.

### నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆడారి కిషోర్



**విశాఖపట్నం,నవంబర్28, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సతీమణి, మహిళానేత నారాభువనేశ్వరిని మిషన్ కర్షక దేవోభవ జాతీయ అధ్యక్షులు, టిడిపి యువనాయకులు ఆడారి కిషోర్ కుమార్ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఢిల్లీలోని ఓబెరాయ్ హెూటల్ లో ఆమెను కలిసి డెమొక్రసీ ఇన్ డేంజర్ కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తోందని, కక్షసాధింపులకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని మండి పడ్డారు. ఇలాంటి తరుణంలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై డెమొక్రసీ ఇన్ డేంజర్ కార్యక్రమం అన్ని వర్గాలనూ ఆలోచించేలా చేస్తుందని అన్నారు. అదేవిధంగా మిషన్ కర్షకదేవోభవ కార్యక్రమం కోసం కూడా ఆడారి కిషోర్ కుమార్ తో చర్చించారు. యువత చైతన్యం కోసం, రైతుల అభివృద్ధి కోసం చేపడుతున్న మంచి పనులను భువనేశ్వరి అభినందించారు. టిడిపి ఎంతో చరిత్రకలిగిన పార్టీ అని..అలాంటి పార్టీలో యువచైతన్యానికే పెద్ద పీట ఉంటుందనే విషయాన్న ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. మంచి పనులు చేసే మీకు పార్టీ సహకారం, తమవంతు సహకారం ఎల్లప్పుడుతూ వుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆడారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ, గత మూడు రోజులుగా టిడిపి అధినేతతోపాటు తాను ఢిల్లీలోనే ఉన్నానని చెప్పారు. తాను చేపడుతున్న కార్యక్రమాలు ఢిల్లీ వేదికగా చేపడుతున్న విషయాన్నిఅధినేత సతీమణి దృష్టికి తీసుకొచ్చామని, తమ పార్టీ అధ్యక్షులు, సతీమణి ఇచ్చిన ప్రోత్సాహం మరువలేదని అన్నారు. వారి సహకారంతో గ్రామ, గ్రామన డెమొక్రసీ ఇన్ డేంజర్ కార్యక్రమాన్ని చేపట్టి అన్ని వర్గాల్లోనూ చైతన్యం తీసుకురావడానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని చెప్పారు. అనంతరం ఢిల్లీ ఎయిర్ పోర్టులో చంద్రబాబుకి సాదర వీడ్కోలు పలికారు. అంతకు ముందు మాజీ మంత్రి నారాయణను కూడా ఆడారి కిషోర్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## సీనియర్ సిటిజన్ల ఫిర్యాదులపై

(మొదటి పేజీ తరువాయి)

వయస్సున్న ఓ వృద్ధుడు మర్చెంట్ నేవీలో పనిచేసి రిటైరయ్యారు. ఆయనకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడికి కూడా మర్చెంట్ నేవీలో ఉద్యోగం రావడానికి వృద్ధుడు ఎంతో కృషి చేశారు. అయితే ఆయనకు రిటైరై వచ్చిన సొమ్ము, బ్యాంకు రుణంతో కలిపి ఒక ఇల్లు కూడా కొన్నారు. కొంతకాలం తర్వాత కుమారుడికి వివాహం జరిగింది. దీంతో భార్య ఒత్తిడితో ఆ కుమారుడు వృద్ధులని వదిలేసి అత్తవారింటికి ఇల్లరికం వెళ్ళిపోయాడు. నెలవారీ ఖర్చులు కూడా ఇవ్వడం లేదు. వారి కూతురే ఓ ప్రైవేట్ కంపెనీ లో రూ. 12వేలకు ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రుల్ని చూసుకుంటోంది. కొడుకు, కోడలు, అత్తగారు ఓరోజు ఇంటిలోకి చొరబడి వృద్ధుడ్ని కత్తితో గాయపరిచి ఆయన వద్ద ఉన్న స్థలం, ఇంటి పత్రాలు, ఫోన్ తో పాటు తన కుమార్తె ఇన్సూరెన్స్ కోసం దాచిన రూ.40వేల నగదు కుడా తీసుకొని వారిని ఇంటి నుంచి బయటకి గెంటేశాడు.

– రామజోగిపేటకు చెందిన 78ఏళ్ల వయస్సున్న ఓ వృద్ధుడికి ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు కుమారులున్నారు. అయన పెయింటర్ గా పని చేస్తూ సంపాదించిన డబ్బుతో తన పిల్లల్ని చదివించి, పెళ్లిళ్లు చేసి, ఒక ఇల్లు కూడా కట్టుకొని తన పిల్లలతో కలిసి ఉంటున్నాడు. తన భార్య చనిపోయినప్పటి నుంచి ఆయన కుమారులు, కోడళ్ళు అనేక రకాలుగా హింసించి, వేధింపులకు గురి చేస్తున్నారు. ఐదుసార్లు చంపటానికి కూడా ప్రయత్నించారు. ఓ రోజు కొట్టారు కూడా. తనకు జరిగిన అన్యాయంపై పోలీస్ కమిషనర్ ను వృద్ధుడు సంప్రదించారు. కంచరపాలెంకు చెందిన 65ఏళ్ల వయస్సున్న వృద్ధుడు తనకు. రూ. 20వేల నగదును తనకివ్వకుండా కుటుంబ సభ్యులు ఇబ్బంది పెడుతున్నారని సీపీకి ఫిర్యాదు చేశారు. పై నాలుగు ఫిర్యాదుల్ని సీపీ ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ సమస్య పరిష్కారమయ్యేంత వరకూ పర్యవేక్షించడం జరుగుతుందని సీపీ హామీ ఇవ్వడంతో బాధితులు ఊరట చెందారు

## డిసెంబరు 11 వరకు భారతీయ భాషా ఉత్సవాలు



**భీమునిపట్నం, నవంబర్ 28, మేజర్ న్యూస్ :** భారతీయ భాషల మాధుర్యాన్ని అందరూ రుచి చూడాలని, ఇతర భాషలపై మక్కువ పెంచుకోవాలని డైట్ వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి అన్నారు. ఆధునిక తమిళ కవిత్వానికి మార్గదర్శి, సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు అయిన తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి సంస్మరణార్థం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "భారతీయ భాష ఉత్సవాలలో" భాగంగా జిల్లా విద్యా శిక్షణ సంస్థ లో మంగళవారం "భారతీయ బాషలలో నా ఆలోచనలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతీయ కవులను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి గౌరవిస్తుందని అందుచేత వివిధ భాషల్లోన గల కవుల గురించి తెలుసుకోవడంతో పాటు వారి రచనలను ఆస్వాదించాలని అన్నారు. సుబ్రహ్మణ్య భారతి జన్మదినమైన డిసెంబరు 11 వరకు భారతీయ భాషా ఉత్సవాలు జరుగుతాయని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ ఆలోచనలను వేర్వేరు భాషలలో పంచుకోవడం అనేది ఒక నూతన అనుభూతిని మిగులుస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆలోచనలను ఒక్కో వాక్యంలో తెలుగుతో పాటు వివిధ భారతీయ భాషలయిన తమిళ్, కన్నడ, పంజాబీ, గుజరాతీ, మళయాలం,మరాఠీ, హిందీ తదితర భాషలలో వ్యక్తపరుస్తూ మాట్లాడారు.వాటిని చార్టులపై వ్రాసి ప్రదర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం. మహాలక్ష్మి , సి ఏ సోమయాజులు, జె. మాధవి, సారిపల్లి త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోలమాంబ మూడవరోజు కార్యక్రమం



భీమునిపట్నం, నవంబర్ 28, మేజర్ న్యూస్ : శ్రీ పోలమాంబ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు అనగా తేది మంగళవారం ఉదయం 6 గం. ల నుండి అమ్మవారి దర్శనంలకు అవకాశం కల్పించారు. ఎంతో భక్తి శ్రద్దలతో ఉత్సవాలు చూడటానికి వచ్చిన అందరూ శ్రీ పోలమాంబ ఆలయంకి వచ్చి ఆ తల్లిని కనులారా వీక్షించి, దివ్య దర్శనం పొంది, అమ్మవారి కటాక్షం అనుగ్రహింప చేసుకొన్నారు, తీర్ధ ప్రసాదంలు స్వీకరించారు.మూడవరోజు పండగలో భాగంగా సాయంత్రం 8 గం. లకు గ్రామాభివృద్ధి సేవాసంఘం వేదిక, శ్రీ నూకాలమ్మ గుడివద్ద సినీ హంగామా కార్యక్రమం స్టెఫ్ ఆఫ్ ఎంటర్ టైనర్స్ వారిచే నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ధన సహాయం చేసినవారు అల్లిపిల్లి వేణుకి, అల్లిపిల్లి గురువులుకి, పుక్కళ్ళ అమ్మోరుకి, వాసుపల్లి మహేష్ కి, అల్లిపిల్లి చంటికి, పీరుపిల్లి నరేష్ కి, పీరుపిల్లి రాజు గార్లకు మా గ్రామాభివృద్ధి సేవాసంఘం తరపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నమని సేవా సంగమ్ అధ్యక్షులు గంటా నూకరాజు, సెక్రటరీ వాసుపల్లి కొండ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపల్లి నరసింగరావు, గౌరవ అధ్యక్షులు మైలపల్లి షణ్ముఖరావు తెలిపారు.జనసేన భీమిలి నియోజకవర్గ ఇంచార్జి పంచకర్ల సందీప్, కృష్ణయ్య, తదితరులు అమ్మవారి దర్శించుకున్నారు.

### అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి




ఆనందపురం. నవంబర్28. మేజర్ న్యూస్ :18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని భీమిలి ఆర్డిఓ భాస్కర్ రెడ్డి ఆనందపురం తాసిల్దార్ రామారావు ప్రసార వాహనం ద్వారా భీమిలి నియోజకవర్గం లో పీఎం పాలెం నుండి తగరపువలస వరకు భారీ రాలి నిర్వహించారురు ప్రచారంలో భాగంగా 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు ఈ ర్యాలీలో భాగంగా భాగంగా , ఆనందపురం తాసిల్దార్ లోకవరపు రామారావు బూతు లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు

### శీతాకాలం వివాహాల కోసం ప్రత్యేక సేకరణ

మేజర్ న్యూస్, విశాఖపట్నం: వివాహం అనేది మరపురాని ఘట్టమని యువతి యువకులు ఉవ్విళ్లూరుతుంటారని ఈ అద్భుతమైన క్షణాలను అపురూపంగా మలుచుకునేందుకు పీ జీ ఐ ప్లాటినం లవ్ బ్యాండ్లు సిద్ధంగా ఉన్నాయని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ శీతాకాలం వివాహాల కోసం ప్రత్యేక సేకరణ కలదని, పి జి ఐ ఇండియా ద్వారా ప్లాటినం డేస్ ఆఫ్ లవ్ భారతదేశంలోని ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్ లలో అందుబాటులో ఉన్నాయని అద్భుతంగా రూపొందించిన ప్లాటినం బ్యాండ్ల క్యూ రేటెడ్ ఎంపిక అందిస్తుందని తెలిపారు

## అగ్ని ప్రమాదానికి గురైన జశ్వంత్ ఫ్యాషన్ కుటుంబాన్ని పరామర్శించిన డా. సందీప్ పంచకర్ల



**తగరపువలస, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం తగరపు వలస మార్కెట్ రోడ్ నందు రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురైన జశ్వంత్ షాపింగ్ మాల్ వారి కుటుంబాన్ని జనసేన పార్టీ భీమిలి ఇంచార్జ్ డా. సందీప్ పంచకర్ల గారు పరామర్శించి మాట్లాడుతూ భాదిత కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇస్తు, జరిగిన ప్రమాద విపత్తుకు ప్రభుత్వం తరుపున న్యాయం జరిగేలా ఖచ్చితంగా ఒత్తిడి తీసుకొస్తామని వివరించారు. అలాగే చాలా విస్తీర్ణ జనాభా కలిగిన భీమిలి పరిధిలో అగ్నిమాపక యూనిట్ ఇటు కొమ్మాది నుండి అటు ఆనందపురం, భీమిలి, పద్మనాభం, భోగాపురం మండాలాల వరకు ఒకే ఒక్క యూనిట్ ఉంటే ప్రమాదం నుండి కాపాడుకోవడం ఎలా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమలో జనసేన నాయకులు శాఖరి శ్రీనుబాబు, బి.వి.క్రిష్ణయ్య, రాజు నవిరి, సతీష్ రామోజీ, అక్రమాని దివాకర్, కొయ్య శ్రీను, పరిమి భువనేశ్వరి, జనసైనికులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత అవగాహనా కార్యక్రమం



**విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పోర్ట్ ఎగ్జిమ్ పార్క్ ఏరియా లో గల విశాఖపట్నం లారీ ఆపరేటర్స్ వెల్ ఫేర్ అసోసియేషన్ లారీ పార్కింగ్ స్టాండ్ లో రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రైవింగ్‌మయం లో తీసుకేవలసిన జాగ్రత్తలు, స్పీడ్ లిమిట్స్, సిగ్నల్ విధానం, ట్రాఫిక్ రూల్స్ మొదలగు అంశములపై అవగాహన కల్పించి . ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.సి ఐ లు ఎల్ భాస్కరరావు, ఆర్ సత్యనారాయణ రెడ్డి, జి దేవుడు బాబు, జి ఆర్ కె తులసీదాస్,అసోసియేషన్ అధ్యక్షులు ఎం బాపిరాజు, కార్యదర్శి పి వెంకట రాజు, కోశాధికారి కే. కాశీ విశ్వనాథం,లారీ డ్రైవర్లు, క్లీనర్ లు లారీ యజమానులు తదితరులు పాల్గొన్నారు

## పద్మనాభం మండలంలో కానరాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**పద్మనాభం, నవంబర్28, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో ఖరీఫ్ సీజనుకు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కానరావడం లేదు. దీంతో ఈ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై రైతులలో అయోమయం నెలకొంది. గత 15 రోజుల నుండి ముమ్మరంగా వరికోతలు, నూర్పిళ్లు అయినప్పటికీ మండల వ్యవసాయ అధికారులు, ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు వాపోయారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు దళారులకు గతిలేక తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుంది. బస్తా ధాన్యం 1200రూపాయలకే దళారులకు విక్రయిస్తున్నారు. నవంబర్ మొదటి వారంలో ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరినప్పటకీ అధికారులు స్పందించలేదని రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయక పోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే ముప్పై శాతం రైతుల వరినూర్పులు పూర్తియి ధాన్యం దళారులకు విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి పద్మనాభం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతీరావు ఫులే వర్ధంతి వేడుకలు



అక్కయ్యపాలెం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్థంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో "మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్థంతి" కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులతో కలిసి జ్యోతిరావు పూలే గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే గారని కొనియాడారు.పేద,అణగారిన వర్గాలకు మరియు మహిళలకు సమాన హక్కుల కోసం పోరాడటమే కాకుండ మహిళలకు మరియు అట్టడుగు కులాల ప్రజలకు విద్యనందించడంలో వారు చేసిన కృషి ఎప్పటికీ మర్చిపోలేనిదని అన్నారు.ఆ మహాత్ముల స్ఫూర్తితో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆధరాభిమానాలను చూరగొనటమే కాకుండా ప్రక్క రాష్ట్రాలకు దిక్సూచిగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్,పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్,పార్టీ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్,పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సారిపిల్లి గోవింద్,ఆళ్ల లీలావతి%డ%శ్రీనివాసరావు, పి.ఉషశ్రీ,కె.వి.యన్ శశికళ,వార్డు అధ్యక్షులు పైడి రమణ,సీనియర్ నాయకులు కిరణ్ రాజు,పేడాడ రమణి కుమారి,బి.రాధ,శ్రీనివాసరాజు,గంగా మహేష్,నాగమణి,అమర్ రెడ్డి,హరిపట్నాయక్,గుడ్ల భాస్కర్ రెడ్డి,కోడూరి సుశీల,రామిరెడ్డి,యడ్ల శ్రీనివాసరెడ్డి,బొడ్డేటి కిరణ్,రత్నం,జ్ఞానేశ్, సుజాత,అలివేణి, అచ్చుతరావు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నాం

17వ సూర్య
అనకాపల్లి-అల్లూరి

# పీఏసీఎస్‌లో ఏడాదికి రూ.20 కే రెండు లక్షల ప్రమాద బీమా.

## - అనకాపల్లి డిసిసిబి బ్యాంక్ మేనేజర్ రజినీ



**అనకాపల్లి రూరల్, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి డి సీ సీ బీ బ్యాంక్ ఆధ్వర్యంలో సేహెచ్ఎన్ అగ్రహారం పిఏసిఎస్ సంఘం ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన (ఎఫ్ ఎల్ డీ సీ) ఫైనాన్షియల్ లిటరేచర్ డెవలప్మెంట్ క్యాంపియన్, ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత, అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. పిఏసిఎస్ డైరెక్టర్ నారపిన్ని ప్రసాద్ ఆధ్యక్షతన ఎర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనకాపల్లి డిసిసిబి బ్యాంక్ మేనేజర్ రజినీ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన అమూల్ డైరీలో సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉపయోగపడుతుందని, అలాగే రైతులకు మిగతా అన్ని డైరీల కంటే 8 నుంచి 10 రూపాయల వరకు ఒక లీటర్ పాలకు ఎక్కువ వేస్తుందని అన్నారు. అలాగే నెలకు నూటికి 56 పైసలు వడ్డీ చొప్పునా 45 వేల రూపాయలు గేదెలు ఆవులు కొనుగోలు నిమిత్తం రుణ సదుపాయం కూడా కల్పిస్తుందని, పీ ఏ సీ ఎస్ ద్వారా వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులందరికీ సంవత్సరానికి 20 రూపాయల ప్రీమియంకే రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా ఇస్తుందని అన్నారు. డీ సీ సీ బీ ద్వారా వ్యవసాయ, వ్యవసాయ పరికరాల కొనుగోలు నిమిత్తం ఎకరాకి ఐదు లక్షల రూపాయలు రుణ సదుపయం నూటికి నెలకి రూపాయి ఐదు పైసలు వడ్డీ చొప్పున ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే గత సంవత్సరంలో 21-22 ఆర్థిక సంవత్సరంలో సేహెచ్ఎన్ అగ్రహారం పిఎస్ఎస్లో సంవత్సరానికి నాలుగు కోట్ల ఆదాయం ఉంటే 22 -23 ఆర్థిక సంవత్సరంలో 8 కోట్లుకు టర్న్ అవర్ పెరిగిందని, దీనికి సహకరించిన సంఘ పాలకవర్గ సభ్యులను, అధికారులను, అలాగే సంఘ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్కిరెడ్డిపాలెం పాల సంఘం, సేహెచ్ఎన్ అగ్రహారం పాల సంఘం, బట్లపూడి పాల సంఘం, పాపయ్య సంతపాలెం అమూల్ డైరీ సభ్యులకు ఒక్కొక్కరికి 45 వేల రూపాయలు చొప్పున 33 మందికి 15 లక్షల 25 వేల రూపాయలు, వ్యవసాయ రుణాల కింద 8 లక్షలు 26 వేల రూపాయలు, జే ఎల్ జి గ్రూప్ లోన్స్ కింద మూడు లక్షల 30 వేల రూపాయలను పాలకవర్గ సభ్యులు బంటు ఏడుకొండలు, నాగేశ్వరరావు, ఎఫ్ ఓ ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ గోవిందరావు, బట్లపూడి వైసీపీ నాయకులు సత్యరావు, కోఆప్షన్ ఎంపీటీసీ అప్పలరాజు, అక్కిరెడ్డిపాలెం వైసిపి నాయకులు అంజలిన రాజశేఖర్, పీ ఏ సీ ఎస్ సీఈఓ మధు చేతుల మీదుగా రైతులకు అందజేసారు. గ్రామ రైతులు, పీ ఏ సీ ఎస్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అల్ ఇండియా అంతర్ విశ్వ విద్యాలయాల యోగా పోటీలకు అర్హత సాధించిన డైట్ విద్యార్థి



**అనకాపల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:**ఇటీవల జరిగిన జె.యెన్.టి.యు. జి.వి అంతర కళాశాలల యోగా పోటీలలో స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) బిటెక్ మొదటి సంవత్సరము చదువుతున్న సిఎస్ ఎమ్ విద్యార్థి ఎమ్ శ్రీ వైష్ణవి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. డిసెంబర్ 1 నుంచి 4 వరకు జరగనున్న చైన్నై అన్నా యూనివర్సిటీ లో జరుగు అంతర్ విశ్వ విద్యాలయాల యోగా పోటీలాలలో పాల్గొంటున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి .సి హెచ్ శ్రీనివాసరావు తెలిపారు. తమ కళాశాల విద్యార్థి అంతర కళాశాలల పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి, అంతర్ విశ్వ విద్యాలయాల యోగా పోటీలకు అర్హత సాదించడం పట్ల కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, డీన్ అకాడెమిక్స్ డాక్టర్ కే పార్వతి , డీన్ అకాడమిక్స్ కో ఆర్డినేటర్ కృష్ణ నాగ్, కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది హర్షం తెలియజేసారు.

# కొత్తూరు మేజర్ పంచాయతీలో వై ఏపీ నీడ్స్ జగన్



**అనకాపల్లి రూరల్, నవంబర్ 28, మేజర్ న్యూస్:** అనకాపల్లి మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయతీ గ్రామ సచివాలయం దగ్గర వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ భిసెట్టీ వరాహ సత్యవతి, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద హాజరై ముందుగా మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డును ప్రారంభించి ఆ గ్రామంలో జరిగినటువంటి సంక్షేమ పథకాల ద్వారా ఏ పథకానికి ఎంత ఖర్చు పెట్టారని వివరాలను బోర్డుపై పొందుపరిచి ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలతో జగనే మళ్లీ విషయాలను ప్రతి ఒక్కరికి చెప్పడం జరిగింది, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జగనన్న ఇచ్చే పథకాల అమలు తీరును అభినందించారు. అలాగే వాలంటీర్లు అందరికీ జగనన్నే మా నమ్మకం అనే కిట్లను పంపిణీ చేశారు. సాయంత్రం ఐదు గంటలకు పంచాయత్ ఆఫీస్ దగ్గర వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు పెతకంశెట్టి శివ సత్యనారాయణ, జోసఫ్, గ్రామ సర్పంచ్ సప్పరపు ప్రసన్న లక్ష్మి వరహాలబాబు, ఎంపీటీసీ వెలుగుల లక్ష్మి మురుగుర్తి సంతోషి కుమారి, వైస్ సర్పంచ్ అనపర్తి శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, ఎంపీడీవో, ఈవోపీఆర్డి, ఎంఎల్ఓ, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు గ్రామ కార్యదర్శి, గృహసారథులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రియ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్ధుల ప్రతిభ



**పాయకరావుపేట, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** కాకినాడ జె.ఎన్.టి.యు లో ఈ నెల 25,26వ తేదీలలో జరిగిన క్రియ రాష్ట్ర స్థాయి బాలల పండుగ పోటీల నందు జరిగిన అంతర్ పాఠశాలల సాంస్కృతిక పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు 96 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారని విద్యాసంస్థల అధినేత సి.హెచ్.వి.కె. నరసింహారావు తెలిపారు.క్రియ పోటీలలో లఘు నాటికలు,శాస్త్రీయ,జానపద నృత్యాల,సంగీతం, బృందగాన పోటీలు,విచిత్ర వేషధారణ,స్టోరీ టెల్లింగ్,క్విజ్,వ్యాసరచన,చిత్రలేఖనం వంటి వివిధ రకాల పోటీల నిర్వహించినట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది వేల విద్యార్థులు పోటీలలో పాల్గొనగా ఎక్కువ బహుమతులు తమ విద్యార్థులు గెలుపొందడం పై హర్షం వ్యక్తం చేశారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సి.హెచ్. విజయ్ ప్రకాష్,విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయంలో భారీ అన్నసమారాధన



**అనకాపల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:**అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయంలో అయ్యప్ప స్వామి భక్తులకు మంగళవారం భారీ అన్నస మారాధన కార్యక్రమం నిర్వహించారు. తొలుత ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ డి గ్రూప్ అధినేత, ప్రముఖ సంఘ సేవకులు కాండ్రేగుల శ్రీరామ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నసమరాదన (భిక్ష) కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కాండ్రేగుల శ్రీరామ్ కు పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. అనంతరం భిక్ష దాత సుఖీభవ, సుఖీభవ, సుఖీభవ , భిక్ష దాత సుఖీభవ అంటూ అయ్యప్ప స్వాములు అశ్వీరవచనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు విల్లూరి రాజేష్, విల్లూరి త్రినాథ్, కాండ్రేగుల సురేష్, బుద్ధ జగన్, వెలగా వెంకటేష్, అధికసంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## నెయ్యిలవీధి లో భవిష్యత్తు కు గ్యారంటీ, బాబు ష్యూర్ టీ పై ఇంటింటా విస్తృత ప్రచారం



**అనకాపల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్::** అనకాపల్లి జివిఎంసి 81వ వార్డు, నెయ్యిల వీది, వన్ వే ట్రాఫిక్ డౌన్ ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ల సురేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం భవిష్యత్తుకు గ్యారెంటీ- బాబు ష్యూర్ టీ పై ఇంటింటా విస్తృత ప్రచారం చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్నారు. అంతేకాకుండా పెంచిన విద్యుత్, గ్యాస్ ధరలు తగ్గిస్తామన్నారు. చంద్రబాబు పాలన కోసం ప్రజల ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనకాపల్లి రాము, ఎండపల్లి శేఖర్, అధికసంఖ్యలో కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైసిపి పాలన స్వర్ణ యుగాన్ని తలపిస్తుంది.



**పాయకరావుపేట, నవంబర్ 28 మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి పార్టీ పాలన స్వర్ణ యుగాన్ని తలపిస్తుందని ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు.ఈ సందర్భంగా పాయకరావుపేట లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్ ఎందుకు కావాలి అంటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు,వ్యాపారస్తులు,విద్యార్థులు, రైతులు ఇలా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని,ఈ సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలకు ఉందని తెలిపారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కారణజన్ముడని,ఆయన ప్రభుత్వంలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని అన్నారు.ఈ రోజు ఏ ప్రభుత్వ పాఠశాలలను చూసిన నందనవనాన్ని తలపిస్తున్నాయని,అంత చక్కగా పాఠశాలలను తీర్చిదిద్దిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,వైకాపా మండల అధ్యక్షుడు చిక్కల రామారావు,జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా,జడ్పిటిసి లంక సూర్యనారాయణ,ఉప సర్పంచ్ జగతా శ్రీను,దేవవరపు రాజేష్ కన్నా,జొన్నకూటి సూరిబాబు,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట శ్రీనివాస కళ్యాణం పురస్కరించుకుని పద్మావతి భజన మండలికి ఎంవిఆర్ ఆర్థిక సహాయం



**అనకాపల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:**అనకాపల్లి జిల్లా కొత్తకోటలో శ్రీనివాస కళ్యాణం పురస్కరించుకుని పద్మావతి భజన మండలి సభ్యులకు ప్రముఖ వ్యాపారవేత్త సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) ఆర్థిక సహాయం అందించారు. స్థానిక నర్సింగరావుపేట లోని ఎంవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయంలో పద్మావతి భజన మండలి సభ్యులకు మంగళవారం ఎంవిఆర్ చేతుల మీదుగా ఏబై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంవిఆర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు తప్పనిసరిగా చేస్తుండాలని సూచించారు. దైవ అనుగ్రహం ఉండే విధంగా నిర్ణయాలు తీసుకుని జీవితంలో ముందుకు సాగాలన్నారు. భక్తి భావంతో మెలుగుతూ ఇతరులకు సహాయ పడాలన్నారు. అంతకుముందు ఎంవిఆర్ కు భజన మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు, సంజూ బాబు టీం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం..అభివృద్ధి చేసిన ఘనత వైసీపీదే



**దేవరాపల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు, అనేక అభివృద్ధి పనులు చేస్తూ ఆర్థికవంతులుగా తీర్చిదిద్దారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు అన్నారు. మండలంలోని బోయిల కింతాడ గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద మంగళవారం గ్రామ సర్పంచ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి - మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయిల కింతాడ గ్రామ సచివాలయం పరిధిలో గ్రామాలకు సంక్షేమపథకాలు నిమిత్తం, డిబిటి- నాన్ డిబిటి ద్వారా సుమారు 15 కోట్ల 32 లక్షల రూపాయలు, గ్రామాల అభివృద్ధికి వివిధ అభివృద్ధి పనులు నిమిత్తం సుమారు ఎనిమిది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలు అందరూ సుఖ సంతోషాలుతో ఉన్నారని అందువలనే ఆంధ్రప్రదేశ్ కి జగనే మళ్లీ కావాలి అని ప్రజలు అందరూ సంతోషంతో కోరుతున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి నళిని, వ్యవసాయ సలహా సంఘం సభ్యుడు అన్నం రామనాయుడు, సచివాలయాల కన్వీనర్ కొటాన వెంకట రమణ ( ఎల్ఐసి రమణ), కర్రి సూరి నాయుడు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు గాలి వెంకునాయుడు తది తరులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం

## 32 కోట్లతో ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



**కొయ్యూరు, నవంబర్ 28, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని బాలారం గ్రామంలో 32 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణాలకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి చదువు మాత్రమేనని నమ్మిన సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో సైతం అత్యధిక నిధులను కేటాయిస్తూ ప్రతి ఒక్కరినీ విద్యావంతులుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో కనీసం పాఠశాలలో కూడా లేని గ్రామాలు అనేకం ఉండేవని నేడూ పాఠశాలలు లేని పల్లెలు ఉన్న గతంలో కంటే ఆ సంఖ్యను భారీగా తగ్గించగలగామన్నారు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే దిశగా పాఠశాలల నిర్మాణం చేపడుతూ ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నమన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా గ్లోబల్ ఎడ్యుకేషన్ విధానాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 32 కోట్ల వ్యయంతో ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయటం ఆనందదాయకమని ప్రతి గిరిజన బిడ్డ విద్యావంతులై సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ వైస్ ఎంపీపీ వెంకటరమణ పార్టీ మండల అధ్యక్షుడు బాబులు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి పిఏసిఎస్ మాజీ చైర్మన్ గజ్జయ్యదొర వైసీపీ సీనియర్ నేత సత్యనారాయణ జేసీఎస్ మండల కన్వీనర్ బండి సుధాకర్ సోషల్ మీడియా కన్వీనర్ గాడి అచ్చిరాజు తదితర పలువురు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు

**దేవరాపల్లి,నవంబర్ 28, మేజర్‌న్యూస్ :** కుల మత జాతి వర్గ వర్ణ వివక్ష చూడకుండా అందరికీ అర్హత ప్రామాణికంగా సంక్షేమాన్ని సమపాలనలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. నాటి మహనీయుల ఆశయాలకు నేడు కొనసాగింపు సీఎం జగన్ ఆలోచన అని కుల,మత వివక్ష లేని సేవ చేసిన సంఘ సంస్కర్త, సాంఘిక విషయాలపై ఐక్యతతో కూడిన సమాజం సమానత్వం స్వేచ్ఛ ఇనుమడింపజేయాలనే జ్యోతిరావ్ ఫులే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో సీఎం జగన్ నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం ద్వారా సమసమాజ పాలన కొనసాగిస్తున్నామని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుఅన్నారు. స్త్రీలను విద్యావంతులు చేసి ఇతరులకు ఆదర్శంగా స్త్రీ శక్తిని మలచి అంటరా నితనాన్ని,వితంతు పునర్వివాహం పట్ల చైతన్యం తీసుకువచ్చి స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించి మహాత్మునిగా జన నీరాజనాలం దుకున్నజ్యోతి రావ్ ఫులే వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని తారువ క్యాంపు కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ సమాజంలో విలువైన స్వేచ్ఛ సమానత్వం గురించి లోతైన ఆలోచన చేసి సామాజిక న్యాయం పై ఎన్నో రచనలు చేసి కులవివక్షపై పోరాడి, జ్ఞాన సంపద అందరికీ అందించి సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని భావించిన మహనీయుడు జ్యోతి రావ్ ఫులే అని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కొనియాడారు.

# బాదిత కుటుంబాలకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ మంచాలు దుప్పట్లు పంపిణీ



**కొయ్యూరు, నవంబర్ 28, మేజర్‌న్యూస్ :** అగ్ని ప్రమాదంలో ఇళ్లు దగ్ధమై సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబాలకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో మంచాలు దుప్పట్లను పంపిణీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలతో గిరి పుత్రుల మన్ననలు పొందుతున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులు వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. దీనిలో భాగంగానే మంగళవారం కొయ్యూరు మండలం అంతాడ కొత్తపల్లి గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇళ్లు దగ్ధమై సర్వం కోల్పోయిన మూడు గిరిజన కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. వారికి మూడు మంచాలు దుప్పట్లను స్థానిక సర్పంచ్ సుర్ల చంద్రరావు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ధన భాగ్యలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ జలుమూరి వెంకట గిరిబాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న తోటి వారిని ఆదుకోవడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ లేదన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఆపదలో ఉన్న తోటివారికి అండగా నిలిచి ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని చూపాలని కోరారు. ప్రస్తుతం చలికాలం కావడంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ద్వారా యోగా టీచర్ అరుణ కుమారి సమకూర్చిన మంచాలు దుప్పట్లను బాధిత కుటుంబాలకు పంపిణీ చేయడంతో వారంతా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వ్యవస్థాపకులు రవిశంకర్, విశాఖపట్నం చెందిన యోగ టీచర్ అరుణకుమారి స్థానిక ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి యోగ టీచర్ జలుమూరి వెంకట గిరిబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రరావు అటవీ సెక్షన్ అధికారి ధన భాగ్యలక్ష్మి వార్డు మెంబర్లు పోతురాజు కృష్ణంరాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలేకు ఘన నివాళులు

### - అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.




**అనకాపల్లి రూరల్, నవంబర్ 28, మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిబా పూలే 133వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే సమసమాజ స్థాపనకు విశేష కృషి చేశారన్నారు. పూలే ప్రజలలో అనాదికాలంగా పాతుకుపోయిన వివక్షను నిర్మూలించుటదానికీ తన జీవితాన్నే త్యాగం చేశారన్నారు. ముఖ్యంగా వితంతు పునర్వివాహం గురించి ప్రజలలో చైతన్యం తీసుకొచ్చారన్నారు. అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలలో ఆత్మ స్థైర్యం నింపి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడన్నారు. పూలే విద్య వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానత్వం నిర్మూలించడానికి, కుల, మత రహిత సమాజ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమసమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్,అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు,డిటిసి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, పైడపు నాయుడు, ఎస్సైలు ప్రసాద్, వెంకన్న, రఘువర్మ, నాగ కార్తీక్, యమున, శిరీష, సురేంద్రకుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**కొయ్యూరు/ జీకే వీధి నవంబర్ 28 మేజర్ న్యూస్ :** పెదవలస టెంట్లవీధిలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని సిఆర్పిఎఫ్ క్యాంప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జీకే వీధి మండలం పెదవలస పంచాయితీ పెదవలస గ్రామ టెంట్లవీధిలో భీమిలి సద్గురు సాయి సేవాశ్రమం సాయిరాం స్వామీజీ చేతుల మీదుగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో జీకే వీధి సీఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ క్యాంపు సిబ్బంది ధార్మిక సంస్థల సేవా ప్రతినిధులు డివిడి ప్రసాద్ కంకిపాటి గిరిబాబు కృష్ణంరాజు లక్ష్మణ్ తదితరులతో పాటు గిరిజన పూజారులుఅధిక సంఖ్యలో గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పై అవగాహనా సదస్సు

విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్ :జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పై అవగాహనా సదస్సు విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సమాచార పౌర సంబంధాల శాఖ వెబ్సైట్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ అప్లికేషన్ ఏ విధంగా పూరించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో మంగళవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షులు కేజీ రాఘవేందర్ రెడ్డి, జి .జనార్దన్ రావు, సొసైటీ అధ్యక్షులు బి .రవికాంత్, కార్యదర్శి యర్రా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.సభ్యులంతా యూనిఫామ్ గా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ లో ఎదురవుతున్న ఇబ్బందులపై సభ్యులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వ వెబ్సైట్లో సొసైటీ సభ్యుల అప్లికేషన్ అప్లోడ్ చేసే బాధ్యతను విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ తీసుకుంటుందని, త్వరలోనే వేదికను తెలియజేస్తామని చెప్పారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ విడుదల చేసిన జీవో ను సవరించాల్సిన అవసరం ఉందని సదస్సు అభిప్రాయపడింది. జీవో నంబర్ 535/2023లో ఉన్న కొన్ని

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణ




నిబంధనలు కారణంగా అత్యధిక శాతం మంది జర్నలిస్టులు ఎటువంటి లబ్ది పొందలేరని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి రీత్యా 60 : 40 ప్రాతిపదికన రూపొందించిన నిబంధనను అందరికీ అనువుగా ఉండేలా 90:10 నిష్పత్తిలో చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని, భార్య పేరున గాని భర్త పేరున గాని ఇళ్ల స్థలం, ఫ్లాట్ ,ఇల్లు ఉంటే అనర్హులని వున్న నిబంధనను తొలగించేలా కృషి చేయాలని సమావేశం తీర్మానించింది. 2023లో అక్రిడేషన్ లేని జర్నలిస్టులకు గతంలో వున్న అక్రిడేషన్ల సీనియార్టీ ప్రాతిపదికన ఇళ్ల స్థలాల కేటాయింపునకు అర్హులుగా చేర్చాలని , ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఇటీవల కాలంలో జగనన్న ఇళ్ల పథకంలో గాని, టిడ్కో ఇళ్లు కానీ పొందినవారు వాటిని రద్దు చేసుకొంటే జర్నలిస్ట్ సైట్స్ కి అర్హులుగా ప్రకటించేలా సవరణ చేయాలని ,ఏజెన్సీ ప్రాంతాలలో 1/70 నిబంధన అమల్లో ఉన్నందున అక్కడ పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎదురవుతున్న అడ్డంకుల నేపథ్యంలో మైదాన ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సహాయ కార్యదర్శి ఎం.చిట్టిబాబు, బందరు శివప్రసాద్, అనురాధ, ఉపాధ్యక్షులు కొయిలాడ పరుశురాం, మురళీ కృష్ణారెడ్డి, కోశాధికారి ఆలపాటి శరత్ కుమార్,ఆర్గనైజింగ్ కార్యదర్శి బొప్పన రమేష్ , కార్యవర్గ సభ్యులు బి .శ్రీనివాసరావు, పాలికి రవికుమార్, టి . లక్ష్మణరావు,విజయలక్ష్మి,తదితరులులు పాల్గొన్నారు.

## మహోన్నతుడు మహాత్మ జ్యోతిరావు పూలే



విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్ :అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహోన్నతుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని వైసిపి బిసి కార్పొరేషన్ డైరెక్టర్ (అయ్యారెకల), రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కంట్రెడ్డి రామన్నపాత్రుడు కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా రామన్నపాత్రుడు ఆధ్వర్యంలో మంగళవారం ఎండాడ లా కాలేజీ రోడ్డులో గల ప్రభుత్వ అంధ బాల బాలికల పాఠశాలలో అల్పాహారం పంపిణీ కార్యక్రమం జరిపారు.ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామన్న పాత్రుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పాలిట ఆయన దేవుడని పేర్కొన్నారు. దిగువ కులాల ప్రజలు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేయడంతో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన సంఘసంస్కర్త పూలే అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటాలు చేసి ప్రతి మహిళకు ఉన్నతమైన చదువులు చదవాలనే లక్ష్యంతో పని చేశారని ఆయన తెలిపారు.మహిళల హక్కుల కోసం, వారికి విద్యా అవకాశాలు కల్పించడం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన వెనుకబడిన వర్గాల సమానత్వం కోసం కృషి చేసారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూలే బాటలో నడుస్తూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నవరత్నాలు పథకాలు ద్వారా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం ఆదర్శ నగర్ లో వివేకానంద కోలని వద్ద పేద మహిళ లకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నొడగల రామ్మోహన్, నడింపల్లి కృష్ణంరాజు, కోటాన రాము, వంకాయల మారుతి ప్రసాద్, బొని శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రంలో గల్లంతైన బాలుడు మృతి

పరవాడ, నవంబర్ 28, మేజర్‌న్యూస్:గత రెండు రోజుల క్రితం సముద్ర స్థానానికి వెళ్లిన విద్యార్థి గల్లంతైన విషయం తెలిసిందే .ఆదివారం మధ్యాహ్నం గల్లంతైన బాలుడి మృతదేహం మంగళవారం మధ్యాహ్నం పూడిమడక తీరం వద్ద బయటపడింది. పరవాడకు చెందిన జంగాల రాజేష్( 14 )స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో నలుగురు స్నేహితులతో కలిసి తంతడి బీచ్ వద్దకు చేరుకుని సముద్రంలో స్నానానికి దిగడంతో అలల తాకిడికి రాజేష్ కొట్టుకునిపోయాడు. రాజేష్ ఆచూకీ కోసం పరవాడ ,అచ్యుతాపురం పోలీసులు రెండు రోజులు పాటు గాలిప చర్యలు చేపట్టిన ఆచూకీ లభ్యం కాలేదు .చివరికి సముద్రపు ఒడ్డుకు మంగళవారం మధ్యాహ్నం మృతదేహం కొట్టుకు రావడంతో దానిని పోస్టుమార్టం కోసం అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి తరలించారు .తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## దేశానికి మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

**బడుగు, బలహీనవర్గాలకు అశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే.**

**- జిల్లా కలెక్టర్ డా.ఏ మల్లికార్జున.**



విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్ : దేశానికి మహాత్మా జ్యోతిరావు పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డా.ఏ మల్లికార్జున పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబా పూలె 133 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం స్థానిక హెూటల్ గ్రీన్ పార్క్ కూడలి వద్ద గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా రెవెన్యూ అధికారి కె .మోహన్ కుమార్ తో కలసి కలెక్టర్ పూలమాలాంకరణ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరుగుతోందని అన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి, మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు , అశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. బీసీలతో పాటు సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాల కష్టాలు ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. పూలే చూపిన దారిలో ఇప్పుడున్న పలు ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటాలు చేసి ప్రతి మహిళకు ఉన్నతమైన చదువులు చదవాలనే లక్ష్యంతో పని చేశారని ఆయన తెలిపారు. మహిళల హక్కుల కోసం, వారికి విద్యా అవకాశాలు కల్పించడం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన వెనుకబడిన వర్గాల సమానత్వం కోసం కృషి చేసారని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తమ జీవితాలను అంకితం చేశారని చెప్పారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కృషిచేసిన జ్యోతిభా పూలే మహనీయుడని కొనియాడారు. వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలు స్థాపించారని చెప్పారు. బాలికల విద్యకు పూలే దంపతులు వేసిన పునాది, నేడు ఫలితాన్ని ఇస్తోందని, మహిళలు కూడా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రామారావు , సమాచార శాఖ ఆర్జెడి వి. మణిరామ్ , బిసి సంక్షేమ శాఖ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్. ప్రసాదరావు, బిసి సంక్షేమ శాఖ అధికారిణి శ్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ , బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

**జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా**

## నగర మేయర్ ఘన నివాళి



విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్ : సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే సేవలో చిరస్మరణీయమని నగరమయ్యే బలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా నగరంలోని గ్రీన్ పార్క్ హెూటల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక కార్యకర్త, సంఘసంస్కత, వ్యాపారవేత్త అని, ఆయన సమాజానికి ఎంతో సేవ చేశారని కుల వ్యవస్థ పైన అంటరానితనం పైన ముఖ్యంగా మహిళ విద్య కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. మహారాష్ట్ర జన్మించిన ఆయన ఎన్నో రచనలు చేశారని ఎన్నో అవార్డులు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కోలాగురువులు, వైయస్సార్సీపి విశాఖ బీసీ సెల్ అధ్యక్షులు మన్యాల శ్రీనివాసరావు, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకి ఘన నివాళులు



గాజువాక ,నవంబర్ 28, మేజర్‌న్యూస్:కుల వివక్షకి వ్యతిరేకంగా పోరాడిన యోధుడుసమానత్వం,సాధికారతకై నిర్విరామ కృషి సలిపి మహనీయుడు జ్యోతిరావు పూలే అని న్యూ పోర్ట్ ఎస్పై పి శ్రీను అన్నారు. జ్యోతీరావ్ గోవిందరావు పూలే 133 వర్ధంతి సంధర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం గాజువాక అధ్యక్షులు జాగారపు శ్రీను ఆధ్వర్యంలో 133వ వర్ధ%శీ%తి వేడుకలను ఘనంగా ఈ కార్యక్రమానికి న్యూ పోర్ట్ ఎస్పై శ్రీను,స్థానిక పెద్దలు పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పై శ్రీను మాట్లాడుతూ దేశానికి జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సిద్దేశ్వరం కు చెందిన వై శ్రీనివాసరావు 19 సంవత్సరాల యువకుడు ప్రమాదవశాత్తు రెండు నెలల క్రితం మృతి చెందగా మృతిని కుటుంబానికి నిత్యవసర వస్తువులు న్యూ పోర్ట్ ఎస్పై శ్రీను చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి,తోకాడ అప్పారావు, నక్క వెంకటరమణ, డివి రమణ,సంపంగి ఈశ్వరరావు,పిట్టారెడ్డి, బస అప్పల రెడ్డి, ప్యాకెట్ శీను, బస ప్రసాద్ రెడ్డి, కింతాడ బుజ్జి,ములగలపల్లి వంశీ,గంధం సాయి,ద్వారపూడి సురేష్ రెడ్డి, జాగరపు ముసలయ్య, సుదమల్ల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు .

## ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రత్యర్థి వర్గాల ఓట్లను వైసిపి తొలగించింది




**తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపణ**

విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో త్వరలో జరగబోయే ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడుతో పాటు తెలుగుదేశం-జనసేన పార్టీకి చెందిన అభ్యర్థులందరూ ఓటమిపాలవుతారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా ఓట్ల తొలగింపు కారణంగా తెలుగుదేశం - జనసేన పార్టీలు ఓటమి చెందుతాయన్నారు. ఇదే విషయమై కలెక్టరేట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల పరిశీలకుడు జె.శ్యామలరావుకు ఓట్ల తొలగింపు అక్రమాలను వివరించామన్నారు. అధికార వైసిపి వలంటీర్ల సహాయంతో తెలుగుదేశం పార్టీ అనుకూల వ్యక్తుల ఓట్లను తొలగించిందన్నారు. ఇదేవిధంగా తన ఓటును కూడా తొలగించారని ప్రస్తావించారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు,జిల్లా ఎన్నికల అధికారి ఏ.మల్లికార్జున కు ఫిర్యాదు చేస్తే .. ఈ ఆర్ వో రామ్మోహన రావు స్వయంగా తమ ఇంటి వద్దకు వచ్చి ఫారం 7 ద్వారా ఓటు గల్లంతు కాలేదని.. కేవలం గరుడా యాప్ కారణంగా ఓట్లు గల్లంతయ్యాయని స్పష్టం చేశారన్నారు. ఇప్పుడేమో గరుడా యాప్ ద్వారా ఓట్లు గల్లంతు కాలేదని ఈ ఆర్ వో రామ్మోహన రావు చెబుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకోని.. మొత్తం ఓటర్ల జాబితాను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. లేనిపక్షంలో తను రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు

## ప్రముఖ సినీ నటులు చెంబోలు రాజాకు ఘన సన్మానం



విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్ : ప్రముఖ సినీ గేయ రచయిత పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి కుమారుడు చెంబోలు రాజాకు విశాఖపట్నం స్థానిక పార్కు హెూటల్లో స్వచ్ఛంద సేవా సంస్థ ఆప్ సబ్ కి ఆవాజ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజాగాయకుడు మజ్జిదేవిశ్రీ మాట్లాడుతూ సినీ సాహితీ లోకంలో ధ్రువతారగా నిలిచినటువంటి సిరివెన్నెల సీతారామశాస్త్రి ఎప్పటికీ ప్రజల హృదయాల్లో తన పాటల ద్వారా బ్రతికే ఉంటారని దేవిశ్రీ అన్నారు సీతారామశాస్త్రి కుమారుడుగా రాజా తను నటించిన సినిమాల్లో ఇప్పటికే సత్తా చాటాడని భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందిపుచ్చుకోవాలని దేవిశ్రీ అన్నారు ఆప్ సబ్ కి ఆవాజ్ ఫౌండర్ బవిశెట్టి కిరణ్ మాట్లాడుతూ సీతారామశాస్త్రి ఆశయాలను తీసుకొని వెళ్లడంలో రాజా ఎప్పుడు ముందు ఉంటాడని భవిష్యత్తులో అనేక సినిమాలో నటించి సిరివెన్నెల సీతారామశాస్త్రికి ఓ మంచి వారసుడిగా ఉండాలని ఆకాంక్షించారు నటనలో రాజా తారాస్థాయికి చేరుకోవాలని కిరణ్ కోరారు ఈ కార్యక్రమంలో భవిశెట్టి వెంకట్రావు,వడ్లమూడి శివ, కొండేటి భాస్కర్, విద్యాసాగర్, కనకరాజు, డాక్టర్ మణికంఠ, యోగి, పోలిశెట్టి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి



పరవాడ ,నవంబర్ 28,మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాలు ప్రజా పాలన రావాలంటే వైయస్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఏ ముఖ్యమంత్రిగా రావాలి అంటూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ అన్నారు .మంగళవారం పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఆదేశాలతో కన్నూరు గ్రామపంచాయతీలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే అంశంతో విస్తృత ప్రచార కార్యక్రమాలను వైసీపీ నాయకులతో కలిసి ఎంపీపీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ కన్నూరు సచివాలయ పరిధి లో సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ అమర్చిన డిసిప్లె బోర్డు ను ఆవిష్కరించి, అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు జేసి యస్ మండల కన్వీనర్ వెన్నెల సన్యాసి రావు స్థానిక నాయకుల తో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మంచిని, నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రతి పౌరుడికి ప్రత్యక్షంగా పరోక్షంగా చేకూర్చిన మేలును వివరిస్తూ అందుకే రాష్ట్రానికి జగనన్నే మరోసారి అవసరం అని , మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారన్నారు. ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాలన్న దృఢ సంకల్పంతో జగనన్న రాష్ట్రంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించి గ్రామాల్లో సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద ముషిడివాడ సర్పంచ్ పల్లా నాగమణి అప్పారావు సచివాలయ కన్వీనర్లు కోరుకొండ వెంకట రమణ మామిడి వెంకటేష్ ' గంతకోరు రవిప్రసాద్ గులి విందల అప్పారావు పంచాయితీ సెక్రటరీ శైలజ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గృహ సారదులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు మహాత్మా జ్యోతిరావు పూలే

విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్ : అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక గ్రీన్ పార్క్ హెూటల్ సమీపంలో గల పూలే విగ్రహానికి సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జె వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ నాటి బ్రిటిష్ పాలనలో బహుజనులు గుర్తింపు తీసుకురావడంలో పూలే విశేష కృషి చేశారని పేర్కొంటూ వారికి విద్యను అందించాలని సంకల్పించిన మొట్టమొదటి వ్యక్తి పూలే అన్నారు. పూలే చేస్తున్న ఈ ప్రయత్నానికి నాటి అగ్రవర్ణాలకు చెందిన వారుకుడా మద్దతు ప్రకటించయని అన్నారు. నాటి మహనీయులు చేసిన కృషిని వెలుగులోకి తీసుకురావాల్సిన నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవైపుగా చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. పేరుకే బీసీ, ఎస్టీ,ఎస్సి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పడమే తప్పితే వారిపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో తీవ్రవైఫల్యం చెందాయని ఆరోపించారు. దళిత మహిళపై నేటికి లైంగిక దాడులు జరుగుతూనే ఉన్నాయని వాటిని నివరించినప్పుడే పూలే కి నిజమైన నివాళ్ళు అర్పించిన వారమౌతామని అన్నారు.




ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి ఎం పైడిరాజు, కార్యవర్గ సభ్యులు జి రాంబాబు, సి ఎన్ క్షేత్రపాల్, నాయకులు జి కాసులరెడ్డి, ఎం డి బేగం, జి జయ, యు నాగరాజు, శ్రీనివాస్, బి అశోక్, ఎం శ్రీనివాసరావు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 500మంది దివ్యాంగులకు ఉపకరణాలు!



**ప్రత్యేక శిబిరం ద్వారా గుర్తింపు**

**ప్రధాని మోడీ, ఎంపీ జీవీఎల్ చొరవను అభినందించిన వక్తలు..**

**ముఖ్య అతిథులుగా 'గాయత్రి' కార్యదర్శి సోమరాజు, జీవీఎంసీ అదనపు కమిషనర్ వర్మ..**

**పేర్లు నమోదు చేసుకోండి**

విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్ :విశాఖపట్నం, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కోసం విశాఖలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం గుర్తింపు శిబిరం ఏర్పాటు చేయడంతో అందరిలోనూ ఆనందం కలిగింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అలింకో సహకారంతో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ప్రత్యేకంగా చొరవ తీసుకుని, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా గాయత్రీ విద్యా సంస్థల కార్యదర్శి పి.సోమరాజు, జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ విచ్చేసి మాట్లాడారు. ప్రధాని మోడీ చొరవతో జీవీఎల్ నిర్వహిస్తున్న ఈ మహోత్తర కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, గాయత్రి ఆస్పత్రుల తరపున కూడా దివ్యాంగులకు సహాయం అందిస్తామని సోమరాజు హామీ ఇచ్చారు.

జీవీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ వర్మ కోరారు. జీవీఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమానికి హాజరైన దివ్యాంగులకు ఆహారం, తాగు నీటి సౌకర్యం కల్పించామన్నారు. కార్యక్రమంలో జోన్-4 జెడ్సీ కందాల శివ ప్రసాద్,ఆలింకో ప్రతినిధి శ్వేత, మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి, విశాఖ బీజేపీ నగరాధ్యక్షులు ఎం.రవీంద్ర రెడ్డి తదితరులూ మాట్లాడారు. దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ అధికారులు, జీవీఎంసీ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, బీజేపీ నేతలు ప్రకాష్ రెడ్డి, విద్యానంద రెడ్డి, సుబ్రహ్మణ్యం ప్రసాదరాజు, బుద్ధవరపు లక్ష్మీనారాయణ, అత్తిలి శంకర్రావు, బోర ఈశ్వరరావు, కారాల మహేష్ తదితరులు పాల్గొన్నారు. 500మందికి పైగా దివ్యాంగులు పాల్గొని వారికి కావాల్సిన ఉపకరణాల కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారని ఈ కార్యక్రమ కో%--%ఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ తెలియజేశారు

## ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి

**- కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ**



ఆరిలోవ , నవంబర్28, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 13 వ వార్డు, పాండురంగాపురం సచి వాలయం నెం (1086003, 1086006) పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పనులు వివరాల బోర్డు ఆవిష్కరించి, పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయుకుడు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు . ఆంధ్రప్రదేశ్ కి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డైరెక్టర్ వనం వరలక్ష్మి సచివాలయం కన్వీనర్లు విమల బేగం, నాగరాజు, లక్ష్మి సీనియర్ నాయకులు విక్టర్ , డా. ఆర్ఎస్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు శిరీష పిల్లి వీర్రాజు, బేత దుర్గారావు, వెంకటరెడ్డి, గృహసారధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

**ద్వారకా పోలీసుల అదుపులో నిందితుడు?**

విశాఖపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్ :ఇంటర్ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఓ వ్యక్తిపై ద్వారకా పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. రామాటాకీస్ రోడ్డులో ఉన్న సంజీవి జూనియర్ కళాశాలలో ఓ బాలిక ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. అదే కళాశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్‌గా పని చేస్తున్న వెంకట నాయుడు అనే వ్యక్తి సదరు బాలికను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం చేసుకున్నాడు. అనంతరం ఆమెకు నగ్నంగా ఉన్న వీడియో, ఫొటోల్ని పంపించడం మొదలెట్టాడు. దీంతో బాలిక ఈ విషయాన్ని ఆమె తన తల్లిదండ్రుల దృష్టికి తీసుకు వెళ్లింది. మంగళవారం వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడిపై ఐపీసీ 323, 354ఏ, 509, 11రెడ్‌విత్12, 21సెక్షన్లు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. ఇదిలా ఉంటే అదే కళాశాలలో పని చేస్తున్న మరో వ్యక్తి కూడా బాలికను వేధించేవాడని అనుమానిస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసులు ఇంకా ధృవీకరించలేదు.

## ఏబీవీపీ గోడ పత్రిక ఆవిష్కరణ

ఆనందపురం. నవంబర్28. మేజర్ న్యూస్అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ జాతీయ మహాసభలు గోడ పత్రికను బీజేపీ కిషాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావుపట్నాయక్ ఆఫీస్ లో ఆయన చేతులు మీదగా గోడపత్రికను విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర ఎఫ్ ఎఫ్ డి కో కన్వీనర్ లొడగల అచ్చిబాబు తెలిపారు.అనంతరం ప్రసాద్ రావుపట్నాయక్ మాట్లాడుతూ ఏబీవీపీ జాతీయ మహాసభలువచ్చే నెల డిసెంబర్ 7,8,9,10 తేదీలలో దేశ రాజధాని అయిన ఢిల్లీలో జాతీయ మహాసభలు జరగబోతున్నాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాబోతున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్,వెంకటేష్,ఎస్.వాసు,బి. మహేష్,బి.వంశీ తదితరులు పాల్గొన్నారు.



## అపరాల విత్తనాలకు నమోదు చేసుకోండి

**మాకవరపాలెం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** రబీలో సాగు చేసేందుకు అవసరమైన మినుము, పెసర విత్తనాలు రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని మాకవరపాలెం ఏవో చిరంజీవి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీపై పెసర, మినుము విత్తనాలు సరఫరా చేస్తుందన్నారు. మినుము 4 కేజీలు రూ.390, పెసర 4 కేజీలు రూ. 330 కి అందజేస్తామన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు ఆయా రైతుభరోసా కేంద్రాల్లో ముందుగా ఆధార్ కార్డుతో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన మునగపాక

### - అబ్బురపరిచిన శూలాల సంబరం



**మునగపాక, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** శివనామ స్వర్ణతో సోమవారం రాత్రి మునగపాక మార్మోగిపోయింది. ఒంటినిండా శూలాలు ధరించిన భక్తులు డప్పు వాయిద్యాలకు అనుగుణంగా నృత్య ప్రదర్శన చేస్తుంటే చూసేవారికి ఒళ్ళు గగుర్పాటు కలిగించింది. ఒంటినిండా శూలాలు ధరించడమే విశేషమైతే, శూలాలు పట్టుకుని నృత్య ప్రదర్శన చేయడం నిజంగా శివలీల మహత్యమేనని ప్రేక్షకులు వీక్షకులు అభిప్రాయపడ్డారు. రాత్రి 11 గంటల సమయంలో ప్రారంభమైన శూలాల మహోత్సవం తెల్లవారుజాము వరకు జరిగింది. ఈ సందర్భంగా సాంప్ర దాయంగా వస్తున్న బండ్ల వేషాలు, కులవృత్తుల వేసాలు పాటు తీన్మార్ డాన్సులు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఉత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటులు ఘనంగా చేశారు. ఇటువంటి వివాదాలు ఘర్షన్ లు తరత్తకుండా ఎస్సై మహమ్మద్ అలీ షరీఫ్ చర్యలు తీసుకున్నారు. ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శివ దర్శనం కోసం టిడిపి యువ నాయకుడు చింతకాయల విజయ్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడు ప్రసాద్, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిమర్శెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నేడు కురుపాంలో సామాజిక బస్సుయాత్ర

### - ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు వెల్లడి



**గరుగుబిల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్ల పాలనలో అందించిన అభివృద్ధి, సంక్షే మాన్ని ప్రజలకు వివరించడానికి ప్రతిష్టాత్మకంగా బుధవారం కురుపాంలో నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమమును విజయవంతం చేయాలని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మరియు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాల జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళ వారం స్థానిక విలేకరులతో ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు మాట్లాడారు. బుధవారం కురు పాంలో మాజీ ఉపముఖ్య మంత్రి కురుపాం శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీవాణి మరియు, పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజుల ఆధ్వర్యంలో సంక్షేమ పాలన తెలిపేలా సామాజిక బస్సు యాత్ర కార్యక్రమం జరుగు తుందన్నారు.సంక్షేమపాలన తెలిపేలా నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమమును విజయవంతం చేసేందుకు మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ సచివాలయ కన్వీనర్లు,గృహసారదులు, విధిగా హాజరు కావా లని కోరారు.అదే విధముగా ప్రతి గ్రామము నుండి కనీసం వందమంది కార్యకర్తలను సామాజిక బస్సు యాత్ర కార్యక్రమానికి తీసుకురావాలని పేర్కొన్నారు. అదే విధముగా గరుగుబిల్లి పెద్దూరు రావుపల్లి కొత్తపల్లి బురద వెంకటాపురం తదితర గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఎర్రన్న గుడి జంక్షన్ కు చేరుకోవాలని తెలిపారు. రావివలస, లఖనాపురం, నాగూరు, చిలకాం తదితర గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఖడ్గవలస జంక్షన్ కు ఒంటిగంటకు చేరుకోవాలని ఎంపీపీ రామారావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయు డులుపేర్కొన్నారు.

## ఆడుదాం ఆంధ్రలో ఉత్సాహంగా పాల్గొనాలి

### - సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు ప్రారంభం
### - క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ క్రీడల్లో పోటీలు
### - తహసిల్దార్ జివి జనార్ధన్ ఎంపీడీవో పైడితల్లిలు వెల్లడి



**గరుగుబిల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టిన మెగా క్రీడోత్సవం ఆడుదాం ఆంధ్రలో క్రీడాభి మానులు పెద్ద ఎత్తున పాల్గొనా లని మండల తహసిల్దార్ గేదెల వెంకటజనార్ధన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లిలు పిలుపునిచ్చారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లా డారు. ఈక్రీడా పోటీల్లో పాల్గొనే వారికోసం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మండలంలోని అన్ని సచివాలయాల్లో ప్రారంభమైందని, ఆయా సచివాలయాలకు వెళ్లి తమ పేర్లు నమోదు చేయించు కోవాలని కోరారు. డిసెంబరు 15 నుంచి 44 రోజుల పాటు ఐదుదశల్లో ఈ పోటీలు జరుగుతాయని తహసిల్దార్ జి వి జనార్ధన్,ఎంపీడీవో పైడితల్లిలు వెల్లడించారు. గ్రామస్థాయిల్లో, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు జరుగుతా యన్నారు. మహిళలు, పురుషుల విభాగాల్లో ఐదు క్రీడాంశాల్లో పోటీలు జరుగుతా యన్నారు. 15 ఏళ్లకు పైబడి వయస్సు కలిగిన వారు ఎవరైనాయీ పోటీల్లో పాల్గొనవచ్చని, పోటీల్లో పాల్గొనదలచిన వారంతా తప్పనిసరిగా సచివాలయాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవ లసి వుంటుందన్నారు. కబడ్డీ, ఖోఖో, క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్ క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. వ్యాయా మ ఉపాధ్యాయుల ఆధ్వ ర్యంలో పోటీలు నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేశామ న్నారు.గ్రామ స్థాయిలో,మండ లస్థాయిలో అందుబాటులో వున్న మైదానాలను ఎంపికచేసి క్రీడలు నిర్వహించేందుకు ఏర్పా ట్లు చేస్తున్నట్టు చెప్పారు. అన్ని గ్రామాల నుండి క్రీడాకారులు ఈ క్రీడోత్సవాల్లో పాల్గొనేందుకు గాను ఓలంటీర్ల ద్వారా అన్ని గ్రామాల్లో, ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో పాల్గొనేలా ప్రచారం నిర్వహిస్తున్నట్టు చెప్పా రు.పోటీల్లో తొలి ఐదు రోజులు గ్రామ స్థాయిలో, 12 రోజులు మండల స్థాయిలో, తర్వాత ఐదురోజులు నియోజకవర్గ స్థాయిలో, 7 రోజులు జిల్లా స్థాయిలో పోటీలు జరుగుతా యన్నారు. క్రికెట్‌కు 16 మందితో, బాడ్మింటన్‌కు ఇద్దరు, కబడ్డీకి 12 మందితో, 15 మందితో ఖోఖోజట్టును, వాలీబాల్‌కు 12 మంది రిజిష్టర్ కావలసి వుంటుందన్నారు.

## కేంద్ర పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**మాకవరపాలెం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాకవరపాలెం ఇన్‌చార్జ్ ఎంపిడిఓ సీతామహాలక్ష్మీ సూచించారు. మంగళవారం మండలంలోని జి.కోడూరు గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా కేంద్ర పథకాలను అధికారులు వివరించారు. అలాగే ఆయుష్ మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్రం అందించిన హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సీతారామలక్ష్మి, ఏవో చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం




**రావికమతం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తకోట అంబేద్కర్ కాలనీలో మంగళవారం ధర్మవరం గ్రామానికి చెందిన జోష్ మిషన్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి కాలనీకి చెందిన రోగులు తరలివచ్చారు. వీరికి రక్త పరీక్షలతో పాటు షుగర్ బిపి పరీక్షలు ఉచితంగానే డాక్టర్ భవాని ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీ చేశారు. అవసరమైన వారికి మందులు కూడా జోష్ మిషన్ క్లినిక్ వారే సమకూర్చారు ఈ కార్యక్రమంలో మల్లెటి రాజు బుంగా బుల్లిబాబు పి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం హరిహరాదులకు ప్రీతి కాలం

### ఎన్.వి.ఆర్ ట్రస్ట్ అధినేత వెంకటేశ్వరరావు



**రావికమతం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** హరిహరాదులకు ప్రీతి అయిన కార్తీకమాసంలో ప్రతి ఒక్కరు భక్తి శ్రద్దలతో పూజలు చేయాలని ఎం వి ఆర్ ట్రస్ట్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలో పి పొన్నవోలు గ్రామంలో మంగళవారం గ్రామానికి చెందిన పు లఖండం శ్రీనివాసరావు సొంత నిధులతో ఏర్పాటు చేసిన మహా అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కలియుగంలో మానవులు కామ క్రోధ మధ తదితర అరిసడ్వదు లకు బానిసలై ఇతి బాధలు అనుభవిస్తున్నరని వీటినుంచి బయటపడేందుకు మార్గము చెప్పమని శూత మహాముని శిష్యులు కోరగా కార్తీక మాసం వ్రతమాచరించిన యెడల మానవులు కోరికలను, మరణాన్ని జయిం చగలరని చెప్పారన్నారు. ఈ దృష్ట్యా మానవులు విధిగా కార్తీకమాసంలో హరిహ రాదులకు పూజలు చేయాలని కోరారు. అనంతరం మహా అన్న సమారాధన ఏ ర్పాటు చేసిన పులఖండం శ్రీనివాసరావును అభినందించారు ఈ సందర్భంగా గ్రామంలో శివాలయం, నిర్మాణంలో ఉన్న పరదేశమ్మ ఆలయం, గౌరీ పరమేశ్వరాలయం నిర్మాణానికి సహకారాలు అందించాలని గ్రామస్థు లు కోరారు. గౌరీ పరమేశ్వరి ఆలయానికి పురిపాక స్థానంలో శాశ్వత కట్టడానికి నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బంగారు మెట్ట మాజీ సర్పంచ్ సిరిగిరి శెట్టి నానాజీ ఎం వి ఆర్ సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సాగుభూముల'పట్టా'ల కోసం నెరవేరిన రైతుల కళ

### - పట్టాలు పంపిణీతో రైతుల్లో ఆనందం
### - ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన
### - ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు

**గరుగుబిల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** అసైన్డ్ భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న రైతులకు ఆ భూమిపై పూర్తి యాజమాన్యం హక్కులు కోసం గత కొన్నేళ్లుగా నిరీక్షించిన రైతులకల నెరవేరింది. .ఈ నేపథ్యంలో వారు సాగు చేసుకున్న భూములకు పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీకి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో రైతుల్లో ఆనందానికి అవధులు లేవని మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు అన్నారు. మండల తహసిల్దార్ గేదెల వెంకట జనార్ధన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన భూపట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసంద ర్భంగా ఎంపీపీ రామా రావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు పట్టాలు పంపిణీ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అసైన్డ్ భూమిని దీర్ఘకాలికంగా సేద్యం చేస్తున్న రైతులకు భూమిపై సంపూర్ణ హక్కు కల్పించేందుకు ప్రభు త్వం పట్టాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. అదే విధంగా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు.ఏ ప్రభుత్వము అందించలేనన్ని సంక్షేమ పథకాలను అందజే యడం జరిగిందన్నారు. అలాంటి నాయకుడు సీఎంగా ఉంటే ప్రతి ఇల్లు సుభిక్షంగా ఉంటుందన్నారు. ఇచ్చిన మాట కన్నా ఎక్కువ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్న ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ గేదెల వెంకటజనార్ధన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి, రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు(మహేష్), ఉపతహ సిల్దార్ పెల్లూరి సత్యలక్ష్మి కుమార్, ఎంపీడీవో కార్యాలయ ఏవో నాలి అర్జునరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోను చంద్రశేఖర రావు,మూడడ్ల అప్పారావు, ముచ్వల సింహాచలం,బాణాల సురేష్, అక్కేన రామకృష్ణ, తూముల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు

### గొలుగొండ జెడ్పీటీసీ గిరిబాబు




**గొలుగొండ, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** సీఎం జగన్ హయాంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు అన్నారు. మంగళవారం గొలుగొండ మండలం గుండుపాల గ్రామంలో ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రతీ గడపలో ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుందన్నారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నగదును జమా చేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మజ్యోతి రావు పూలే ఆశయాలను సాధిద్దాం

### వైఎస్ఆర్సిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్



**మునగపాక నవంబర్ 28, మేజర్‌న్యూస్:** అణగారి నవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహాత్మజ్యోతి రావు పూలే సేవలు శ్లాఘనీయమని వైఎస్ఆర్సిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. పూలే గారి వర్ధంతి వేడుకలను మునగపాకలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మునగపాక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దిమ్మల అప్పా రావు అధ్యక్షతన పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పూ లే చిత్రపటానికి బొడ్డేడ ప్రసాద్, సర్పంచ్ దిమ్మల అప్పారావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఈ సమాజం లో అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం పూలే చేసిన కృషి ఎనలేనిదని చెప్పారు. ఆనాడు అద్భుత సమాజ నిర్మాణం మహిళా విద్యతోనే సాధ్యమవుతుందని ఆయన చెప్పినటువంటి అంశాలను నేడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నెరవేరుస్తున్నారన్నారు. పూలే ఆశయ సాధనకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఈరోజు కొత్తగా ఇళ్ల స్థలాలు ఇస్తున్నా, డ్వాక్రా రుణాలు ఇస్తున్నా, అమ్మ ఒడిస్తున్న ఏ కార్యక్రమమైనా మహిళల పేరిటే మహిళ సాధికారతే లక్ష్యంగా అన్ని పథకాలు వారి పేరు మీదటే అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, మద్దాల వీరు నాయుడు, మడకపాలెంబుజ్జి, ఆడారి కృష్ణ, దొడ్డి బాలాజీ, పెంటకోట హరే రాము, ఆడారి లక్ష్మణరావు, బీసెట్టి ధన శ్రీను, సన్యాసినాయుడు, కార్యదర్శి పివిఎల్ఎన్ ఈశ్వరరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన మహాత్ముడు పూలే



**నర్సీపట్నం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** మహిళలను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన ఏకైక మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే నని పెద్దబొడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీబాబు అన్నారు. పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి సీనియర్ ఉపాధ్యాయులు ప్రసాద్ తో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థి నిర్దేశించి ప్రసంగించారు. చదువు వలన మాత్రమే సమాజం బాగుపడుతుందని మూఢనమ్మకాలు రుగ్మతల నుంచి రక్షించ వచ్చునని బలంగా నమ్మిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మేనటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు, ఉపాధ్యాయులు పూడి అప్పారావు, అల్లం అప్పారావు, హరి రాజేశ్వరరావు, ఆదినారాయణ, ఆర్.ప్రసాద్, చలపతి, వీవీడి ప్రబాకర్, మారయ్య, బుల్లబ్బాయి, బాబి మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

## మండల బడ్జెట్‌కు సభ్యుల ఆమోదం

### - ఎంపీపీ రామారావు అధ్యక్షతన సమావేశం
### - ఆమోదం తెలిపిన ఎంపీటీసీ సభ్యులు



**గరుగుబిల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం బడ్జెట్ ఆమోదం నిమిత్తం నిర్వహించిన సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అధ్యక్షతన మండల బడ్జెట్ సమావేశంను నిర్వహించారు. ఈఏడాది సవరణ బడ్జెట్లో 20 లక్షల, 70,072 కాగా 2024-25 ఆర్థిక సంవత్సరంకు సంబం ధించి 26,03,193 రూపాయలు రాబడులుగా వచ్చునని పొందుపరి చారు. అదేవిధంగా మహిళా మరియు శిశుసంక్షే మం కోసం 15%, షెడ్యూల్డ్ కులముల సంక్షేమం కోసం 15%, షెడ్యూలు తెగల సంక్షేమం కోసం 6శాతం, అభివృద్ధి పనులు సంక్షేమం నిమిత్తం 23%, అత్యవసర పరిస్థితుల్లో మంచినీటి సమస్య కోసం 12 శాతం, పరిపాలన ఖర్చులు 15%, కంటిన్యూజెన్సీ ఖర్చుల కింద నాలుగు శాతం నిధులు వ్యయం నిమిత్తం పొందుపరిచారు. ఈసమా వేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి, మండల ఉపఎంపీపి భత్తల లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్,మరడాన సింహాచలం నాయుడు, పిల్లా భుజంగ రావు, చింతల రూపవతి, దేవాతి నారాయణమ్మ, గుంట్రెడ్డి అన్నపూ ర్ణమ్మ, యామల పార్వతి,ఎంపీడీవో కార్యాలయ ఏవో నాలి అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలోనూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఎంపీపీ మల్ల జయలక్ష్మి



**మునగపాక, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** ప్రతి గ్రామంలోనూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని, అందుకే తిరిగి జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని ఎంపీపీ మల్ల జయలక్ష్మి అన్నారు. వైసిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు అధ్యక్షతన చెర్లోపాలెం సచివాలయం పరిధిలోగల మడకపాలెం, రామగిరి, చెర్లోపాలెం, నరేంద్రపురం గ్రామాల పరిధిలోని ప్రజలతో కార్యక్రమం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా చెర్లోపాలెం సచివాలయంలో వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధిని తెలియజేసే చార్టులను చెర్లోపాలెం సచివాలయం వద్ద ఎంపీపీ మళ్ల జయలక్ష్మి జెడ్పిటిసి పెంటకోట సోంబాబు వైసీపీ మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు చెర్లోపాలెం సర్పంచ్ అప్పికొండ సత్యవతమ్మ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జయమ్మ మాట్లాడుతూ ఇంత అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఇదే విషయం అందరికీ తెలియజేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భోజ శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ దౌలూరి అప్పలనాయుడు నమ్మి చిరంజీవి అప్పలరాజు కేశవరావు పల్లా రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి




**మునగపాక, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ వినయ్ కుమార్ సూచించారు. మునగపాక మండల కాంప్లెక్స్ నుండి ఓటు హక్కు సద్వినియోగంపై ర్యాలీ అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అర్హత కలిగిన వారందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని, ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎండిఓ మన్మథరావు, మండల పరిషత్ రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులు అందరూ ఓటరుగా నమోదు అవ్వాలి

### - తహసీల్దార్ మహేశ్వరరావు



**రావికమతం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అవ్వాలని తాసిల్దార్ ఎస్ మహేశ్వర రావు కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు విలువను తెలియజేసే నినాదాలు చేశారు. అనంతరం స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడ్డారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు మించిన ఆయుధం లేదన్నారు పాలకలను ఎన్నుకునే అధికారం ప్రజాస్వామ్యంలోనే ఉందన్నారు దీనికోసం ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదవ్వాలని ఓటు హక్కు వినియోగించాలని కూడా కోరారు ప్రస్తుతం ఆన్లైన్లో ఓటర్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

## సాగు నీటి చెరువులపై గణన కార్యక్రమం

### వీఆర్ఓల ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల ఆయా గ్రామాల్లో సాగునీటి చెరువుల గణన కార్యక్రమ మును నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని గొట్టివలస, పెద్దూరు, బురదవెంకటాపురం, ఉద్దవోలు, రావుపల్లి, దలాయివలస, గొల్లవానివలస, మరుపెంట,తదితర గ్రామాల్లో సాగునీటి చెరువులగణన కార్యక్రమంను గ్రామరెవెన్యూ అధికారులు చేపడుతున్నారు. ఆయా గ్రామాల్లోని సాగునీటి చెరువులతో పాటు చెక్కుడా ములు గనన కార్యక్రమం చేపడుతు న్నామన్నారు. అదేవిధంగా గ్రామాల్లోని సాగునీటి చెరువులు ఆక్రమణలకు గురయ్యాయా లేదా అనే విషయమును ఈ సర్వేలో గుర్తించడం జరుగు తుందని మండల సహాయ గణాంకాధికారి కోటిపల్లి విజయరావుపేర్కొన్నారు. పది రోజుల్లో పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సాగునీటి చెరువుల గణన కార్యక్రమం దాదాపుగా పూర్తి కావచ్చిందని విజయ రావు అన్నారు.

## సమ్మెకు సమగ్ర శిక్ష ఉద్యోగులు సన్నద్ధం



**అరకులోయ, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** విద్యాశాఖలో పనిచేస్తున్న వివిధ కేటగిరిల ఉద్యోగులు వచ్చేనెల 20వ తేదీ బుధవారం నుంచి సమ్మెకు సన్నద్ధమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష పాఠశాల విద్యాశాఖ ద్వారా ఎంపికై విద్యాశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మెబాటనున్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని లేని పక్షంలో డిసెంబర్ నెల 20వ తేదీ నుంచి సమ్మె బాట పడతామని హెచ్చరించారు. ఈ మేరకు అరకులోయ మండల విద్యాశాఖ1 అండ్2 అధికారులు వంతల. త్రినాధరా వు, పి. భారతి రత్నంలను స్థానిక క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు( సి ఆర్ పి) బిసోయి. బాబురావు, దాడి. రమేష్, జి. వాసుదేవ్, వంతల. బలరాం, పెట్టెలి. మాణిక్యం, సిరిగం. శ్యాంసుందర్, కంప్యూటర్ ఆపరేటర్ కిల్లో. భగత్ రావ్ మంగళవారం కలిసి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయంలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సం ఘం జిల్లా కార్యనిర్వాహక సభ్యులైన సి ఆర్ పిలు,సిపి విలేకరులతో మాట్లాడారు. ఏపీ సమగ్ర శిక్ష పాఠశాల విద్యాశాఖ ద్వారా ఎంపికైన ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, కేజీబీవీ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది, ఐ ఆర్ ఐ ఆయాలు, మెసెంజర్లను పూర్తిస్థాయి ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతినెల 1వ తేదీ నాటికి వేతనాలు చెల్లించాలని, వేతనాల కోసం సంవత్సరానికి సరిపడే బడ్జెట్ ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు వారు తెలిపారు. పిఆర్సి అమలు చేయకుండా నెలల తరబడి వేతనాలు విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన మినిమం ఆఫ్ టైం స్కేల్ పై జీవోలు ఇచ్చిన అమలు చేయడం లేదని వారు తెలిపారు. దశబ్దంకు పైబడి పని చేస్తున్న తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగిన ఫలితం లేకపోవడంతో విధులు బహిష్కరించి వచ్చే నెల 20వ తేదీ బుధవారం నుంచి సమ్మెకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్టు క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు బాబురావు, రమేష్ ,వాసుదేవ్, బలరాం, మాణిక్యం, శ్యాంసుందర్, భగత్ రావ్ స్పష్టం చేశారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి జగన్మోహన రావు వెల్లడి



**గరుగుబిల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంద జేసే దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఇమ్మ్యునై జేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ తెర్లి జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన వల్లరిగు డబ గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను మంగళవారం తనిఖీ చేశారు. వైద్య పరీక్షల కొరకు అక్కడకు వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా రికార్డులో నమోదు చేసిన రోగుల ఆరోగ్య తనిఖీలు, పరీక్షల వివరాలు పరిశీలిం చారు.దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య లు, అదేవిధంగా సీజనల్ గా సోకే అనారోగ్య లక్షణాలతో గుర్తించిన వారికి అందజేసిన చికిత్స వివరాలు పరిశీలించారు.104 వాహనం లో గర్భిణీ లకు,హృద్రోగ సమస్యలున్న వారికి తీసిన ఈసిజి నివేదికలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం డాక్టర్ జగన్మోహ నరావు గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె కె సాగర్ వర్మ తో కలిసి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పిల్లల ఆరోగ్య పరిశీలన చేశారు.పిల్లల్లో న్యూమోనియా తదితర శ్వాస సంబంధ సమస్యల నివారణకు సంబందించిన సాన్స్ కార్యక్రమం పక్కాగా నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఐదేళ్ళ లోపు పిల్లల్లో వ్యాధి లక్షణాలు గుర్తిస్తే వెంటనే చికిత్స అందజేసి,తీవ్రతను బట్టి ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థుల ఆరోగ్య వివరాలపై ఆరా తీసి రక్తహీ నతకు గురికా కుండా ఐరన్ మాత్రలు వేయిం చాలన్నారు. పరిశుభ్రత, పౌష్టికా హా రం పై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కెకె.సాగర్ వర్మ, సూపర్వైజర్ జయ గౌడ్, వైద్య సిబ్బంది ఈశ్వరమ్మ, మౌనిక, ఉపాధ్యా యులు విష్ణుమూర్తి, రామ కృష్ణ,104 సిబ్బంది దుర్గా రావు, అనిల్, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు



**ఆనందపురం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** కుల వ్యవస్థల నిర్మూలన, మహిళాభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి కోరాడ రాజబాబు స్మరించుకున్నారు. జిల్లాటీడీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి. బాబ్జి కూడా పాల్గొన్నారు.

### శిక్షణ కేంద్రాలను పరిశీలించిన పంచాయతీరాజ్

## అడిషనల్ కమిషనర్ కృష్ణమోహన్



**మెళియాపుట్టి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** వచ్చే నెల నాలుగో తేదీ నుండి 9వ తేదీ వరకు గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లకు శిక్షణ ఇచ్చేందుకుగాను అందుకు సంబంధించి శిక్షణ కేంద్రాలను మంగళవారం పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్ కృష్ణమోహన్ పరిశీలన జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీతంపేట ఐటీడీఏ పరిధిలోగల మండలాల్లో ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి చంద్రకుమారి ఎంపీడీవో ఈవో తిరుపతి పట్నాయక్ పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా కొనసాగుతున్న వై ఎపి నిడ్స్ జగన్



**అరకులోయ, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గంలో దిగ్విజయంగా వై ఏపీ నిడ్స్ జగన్ కార్యక్రమం కొనసాగుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు శాసనసభ్యుడుచెట్టి. ఫాల్గుణ నియోజకవర్గం పరిధిలోని ఆరు గిరిజన మండలాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులతో ఎమ్మెల్యే కలిసి నియోజకవర్గానికి చెందిన అన్ని గ్రామాల్లో ప్రతిరోజు పర్యటిస్తూ కార్యక్రమం చేపడుతున్నారు. ముందుగా మా నమ్మకం నువ్వే జగన్ అనే పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్నారు. ఆ తర్వాత జగన్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. అదేవిధంగా నాలుగున్నర ఏళ్లలో జగన్ పాలనలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును గడపగడపకు వెళ్లి చెబుతున్నారు. భవిష్యత్తులో ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్టానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావాలని, ఈ మేరకు మీ సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ జగన్మోహన్ రెడ్డి కు ఇవ్వాలని ప్రజలను కోరుతున్నారు. ఈ సందర్భంగా అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు చెట్టి. పాల్గుణ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ పెదబయలు మండ లం, సీకరి సచివాలయంలో పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చేరువయ్యా మన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో పల్లెనిద్ర, వై నీడ్స్ జగన్ ఇన్ ఏపీ స్టేట్ అనే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ దే: శాంతకుమారి



**అరకులోయ, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దే అధికారమని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకురాలు, ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ మహిళా విభాగం చైర్ పర్సన్ పాచిపెంట. శాంతకుమారి అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో చత్తీస్గడ్ ముఖ్యమంత్రి భూపెష్ బగేల్ తో కలిసి ఆమె మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం ముగింపు రోజు రోడ్ షో నిర్వహించిన అనంతరం ఆదిలాబాద్ నుంచి ఆమె ఫోనులో విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందుతుందని సర్వేలు అంచనా వేసినట్టు ఆమె తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ నెరవేరుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదలకు గ్యారెంటీ ప్రభుత్వం అని ఆమె చెప్పారు. కాంగ్రెస్ తోనే సకలజనుల సౌభాగ్య తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని పాచిపెంట. శాంతకుమారి తెలిపారు. అంతకుముందు చత్తీస్గడ్ ముఖ్యమంత్రికి ఎన్నికల పరిశీలకురాలు పాచిపెంట. శాంత కుమారి మర్యాదపూర్వకంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చత్తీస్గఢ్ ముఖ్యమంత్రి భూపెష్ బగేల్ మాట్లాడుతూ కుటుంబానికి దూరంగా ఉంటూ ఎన్నికల ప్రచారం ప్రారంభం నుంచి ముగింపు వరకు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఆదివాసీ బిడ్డగా కృషి చేస్తున్న పాచిపెంట. శాంత కుమారిని అభినందించక తప్పదం లేదన్నారు. దీంతో ఆదివాసి బిడ్డ ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### లింగాల తిరుగుడు సోమేశ్వర స్వామి

## ఆలయంలో కార్తీక మాస పూజలు

### పట్టువస్త్రాలు సమర్పించిన అనకాపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ సకల రాజ్యలక్ష్మి గోవిందరావు



**అనకాపల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** లింగాల తిరగడు శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం కార్తీక మాస పూజలు ఘనంగా నిర్వహించా రు. అనకాపల్లి దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ సకల రాజ్యలక్ష్మి గోవిందరావు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం సోమేశ్వరస్వామి దేవాలయంలో రాజ్యలక్ష్మి గోవిందరావు దంపతులు ప్రత్యేక పూజలు జరిపారు. అంతకుముందు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ సకల రాజ్యలక్ష్మి గోవిందరావు దంపతులను ఆలయ అర్చకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి కె. ఆదినారాయణ, అన్నమాచార్య వాగ్గేయ వర్ధాయిని ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఆదినారాయణ అనంతరం అర్చక స్వాములు చైర్మన్ సకల రాజ్యలక్ష్మిగోవిందరావు దంపతులను ఘనంగా సత్కరించారు

### 3.8 కోట్ల తో నిర్మితమవుతున్న అనకాపల్లి

## ఆర్.ఎ.ఆర్.ఎస్‌లో ఇంక్యుభేషన్ పనులు

### అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి పరిశీలన



**అనకాపల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** పిఎం ఎఫ్ ఎంఇ పథకంలో 3.8 కోట్ల రూపాయలతో అనకాపల్లి ఆర్ఎ ఆర్ ఎస్ లో ఇంక్యుభేషన్ సెంటర్ నిర్మాణం చేపట్టారు. ఈ పనులను మంగళవారం అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి పరిశీలించడం జరిగింది. అనకాపల్లి ఆర్ఎఆర్ఎస్ లో నిర్మిస్తున్న బెల్లం, పనస, చిరుధాన్యాల ఉప ఉత్పత్తుల ఇంక్యుభేషన్ సెంటర్ పనుల పురోగతిని సంబంధిత అధికారులతో కలిసి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి పరిశీలించారు. డిసెంబర్ నెలాఖరు నాటికి నిర్మాణం పూర్తవుతుందని, వీటికి సంబంధించిన మిషనరీ కూడా అందుబాటులోనికి వస్తాయని అధికారులు వివరించారు. ఈసందర్భంగా ఎంపీ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ ఇంక్యుభేషన్ సెంటర్ తో వ్యవసాయ రంగంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్టువుతుందని హర్షాన్ని వ్యక్తం చేశారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కి అమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఆర్ఎస్ ఎడిఆర్ పి. జగన్నాథరావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో అందరూ సంఘానికి సేవ చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన పూలే చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ సమానత్వం, స్త్రీలకు విద్య లతోపాటు అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని చెప్పారు. అందరికీ విద్య, సమాన హక్కుల కొరకు పోరాడారు. ఆయన భార్య సావిత్రీ బాయి పూలే ఆయనకు తోడుగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఇన్చార్జి జిల్లా బీసీ సంక్షేమ అధికారి కే.సురేష్ కుమార్, ఏ బి సి డబ్ల్యుఓలు జి నాగేశ్వరరావు పి. చాముండేశ్వరరావు, హెచ్ డబ్ల్యుఓల సంఘ అధ్యక్షులు ఎస్. సత్యనారాయణ కార్యదర్శి పీకేవీ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

### జ్యోతీరావ్ పూలే ఆశయాలను

## క్షేత్రస్థాయికి తీసుకెళ్లిన జగన్మోహన్ రెడ్డిదే

### - ఎమ్మెల్యే కడుబండి



**కొత్తవలస, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** జ్యోతిరావు పూలే ఆసియాలను క్షేత్రశాలలో తీసుకువెళ్లను ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు అన్నారు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవరణంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడెట్కన జ్యోతీరావ్ పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఒబ్బిన నాయుడు, మోపాడ కుమార్, అధ్యక్షులు గరపల్లి శివ, వైస్ ఎంపీపీ శ్రీను గారు, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు సర్పంచులు పైడం నాయుడు రమణ, తదితరులు పాల్గొన్నారు.

### ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్

## విజయవంతం చేయాలి!

### ఎంపీడీవో పి.చంద్రకుమారి



**మెళియాపుట్టి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర పార్లమెంట్లో ప్రతి ఒక్క విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని మంగళవారం ఎంపీడీవో పి. చంద్రకుమారి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మండలంలోని కార్యదర్శులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ఏఎన్ఎంలు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్, కోకో, కబాడీ, బ్యాట్మెంటన్, క్రీడలు ఉంటాయని ఒక విద్యార్థి రెండు గేములు మాత్రమే పాల్గొనడానికి అర్హులని తెలియజేశారు. ఈ క్రీడలు సచివాలయ మండల జిల్లా రాష్ట్రస్థాయిలో జరుపడతాయని అన్నారు. క్రీడాకారులు వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని అన్నారు. అనంతరం ఏఎన్ఎం లకు ఆరోగ్య సురక్షలో ఎవరికి అయితే వేరే ఆస్పత్రికి రిఫర్ చేశారు వాళ్లు ఆస్పత్రికి వాళ్లు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరితో కార్డు చేయించాలని ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేయాలని ప్రభుత్వం నుండి ఇచ్చిన ప్రతి పథకం కి కూడా ఈ కేవైసీ చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

### జాతీయస్థాయి పుట్ బాల్

## పోటీలకు విద్యార్థిని ఎంపిక



**యస్ రాయవరం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** త్వరలో జరిగే జాతీయస్థాయి పుట్ బాల్ పోటీలకు అండర్ 14 విభాగంలో విద్యార్థిని ఎంపికైనట్లు యస్ రాయవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు కె శ్రీనువాస రావు తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన సమాచారం మేరకు ఈ నెల 21 నుండి 23 వరకు స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 బాలబాలికల విభాగంలో జివియంసి భీమునిపట్నం మున్సిపల్ గ్రౌండ్ లో రాష్ట్రస్థాయి పుట్ బాల్ పోటీలు జరిగాయన్నారు. బాలికల విభాగంలో యస్ రాయవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థిని తూము వెంకట నాగదుర్గ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయిందన్నారు. విద్యార్థిని ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యమ్ ఎస్ సత్యన్నారాయణ, ఉపాధ్యాయబృందం అభినందనలు తెలిపారు.

### గందరగోళం మధ్య పాండ్రంగి

## గ్రామంలో గడప గడప కార్యక్రమం

### - వైసీపీ ప్రభుత్వం హామీలను నెరవేర్చలేదని జన సైనికులు నినాదాలు.

### - గ్రామస్థాయి నాయకులపై పెల్లుబికిన వ్యతిరెకత



**పద్మనాభం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలో పాండ్రంగి గ్రామంలో మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గందరగోళం మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస రావు గ్రామంలో పలు చోట్ల మాట్లాడినపుడు వైసీపీ ప్రభుత్వం గ్రామానికి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని జన సైనికులు, గ్రామ ప్రజలు ప్రభుత్వానికి, గ్రామ స్థాయి నాయకులకు, ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. జగనన్న కాలనీల స్థలాలను నాయకులు అమ్ముకున్నారని నినాదాలు చేసినపుడు ఎమ్మెల్యే అవాక్కయ్యారు. అలాగే గోస్తనీ నదిపై బ్రిడ్జి నిర్మిస్తామని శిలాపలక వేసారే తప్ప పనులు జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామ రచ్చబండ వద్ద మాట్లాడకుండా గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. అర్హులైన నిరుపేదలకు కాలనీలు ఇవ్వకుండా గ్రామ నాయకులు తమ బందువులకు, పార్టీ నాయకులకు ఇచ్చుకున్నారని గ్రామ ప్రజలు మండి పడ్డారు. గ్రామంలో అడుగడుగున ప్రజల నుండి ప్రభుత్వంపైన, గ్రామ నాయకులపైన వ్యతిరేకత ఎమ్మెల్యేకు ఎదురైంది. దీంతో ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం చేసారు. చివరికి పాండ్రంగిలో గడప గడపకు తిరగకుండా కుర్రపల్లి గ్రామం వెళ్లారు. అయితే గ్రామంలో మంచినీటి సౌకర్యానికి జలజీవన నిధులు కోటి అరవై నాలుగు లక్షలతో ఎమ్మెల్యే శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో జిల్ల పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు, నాయకులు అప్పారావు, మహేష్ పాల్గొన్నారు.

### భీమునిగుమ్మంలో మహాత్మా

## జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్



**అనకాపల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి భీమునిగుమ్మం లో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గణేష్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఈ దేశానికి ఎంతో ఆదర్శనీయులన్నారు. బడుగు వర్గాలకు విద్య ద్వారానే అభివృద్ధి చెందుతారని 18వ శతాబ్దంలోనే వారియొక్క సొంత నిధులతో 18 పాఠశాలలను కట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ వర్గాల వారు విద్యనందించిన మహనీయులన్నారు. దళిత వాడల అభివృద్ధికి పాటుపడిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలిపారు. దేశం కోసం ఏ దంప తులు చేయని త్యాగం వారు చేశారన్నారు .వారికి పిల్లలు పుడితే స్వార్థం వస్తుందని పిల్లలు పుట్ట కుండా నాటు వైద్యం చేసుకున్నారు.ఈ దేశ ప్రజలకి, బడుగు బలహీన వర్గాల ఎదుగుదలే ధ్యేయంగా అడుగుల వేసిన మహోన్నతమైన సంఘ సేవకులు మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే అని గణేష్ తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆదాంధ్ర సంగం అధ్యక్షులు లంబ రాజేంద్రప్రసాద్ ,ప్రముఖ దళిత సంఘాల నాయకులు పందిరి దయాల్ రాజ్, సమ్మంగి కనకారావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బెల్లాన శ్రీనివాస్ , నియోజకవర్గం ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరవాడ సురేష్.. 83వ వార్డు ఉపాధ్యక్షులు సిమిటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



**యస్ రాయవరం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని ధర్మవరం అగ్రహారం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్టు స్థానిక యస్ ఐ పి ప్రసాదరావు తెలిపారు. విశాఖ నుండి అడ్డరోడ్డు వెళుతున్న కారు ముం దు వెళ్తున్న కారుని ఢీ కొట్టింది. దాని వెనకాల వస్తున్న మినీ లోడ్ వ్యాను ముందున్న కారులను తప్పించబోయి అదుపుతప్పి డివైడర్ ఎక్కి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో మిని వ్యాన్ క్యాబిన్ నుజ్జు నుజ్జయి దాని లోపల ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయినట్లు యస్ ఐ తెలిపారు. స్థానికులిచ్చిన సమాచారంతో హుటాహు టిన ఘటనా స్థలికి చేరి క్షతగాత్రుడిని అంబులెన్స్ లో నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్టు యస్ఐపి ప్రసాదరావు తెలిపారు.

## బోధవ్యాధిని వారణకు వైద్య సిబ్బంది తనిఖీలు

### - సర్పంచ్ మహేష్ వెల్లడి

### - వైద్య సిబ్బంది సూచనలు సలహాలు పాటించాలి



**గరుగుబిల్లి, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు రావుపల్లి గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది సంయుక్తంగా మంగళ వారం బోదవ్యాధి రాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా అవసరమైన టెస్టులు చేశారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) మాట్లాడుతూ గ్రామంలో నాలుగు వీధులలో వైద్య సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి రాత్రి 10 గంటల వరకు ఈ టెస్టులు చేయడం జరుగుతుంద న్నారు. ఈమేరకు గ్రామస్తులు ఈఅవకాశాన్ని వినియోగించు కొని టెస్టులు చేయించుకో వాలని మహేశ్వరరావు కోరారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందజేసిన సూచనలు సలహాలను పాటిస్తూ ఆరోగ్య ప్రమాణాలను పెంపొందించు కోవాలని కోరారు. ఈకార్యక్ర మంలో వైద్య సిబ్బంది రమేష్, గొట్టాపు జానకి తదితరులు పాల్గొన్నారు.

### దొంగతనం కేసులో

## ముద్దాయికి రెండేళ్ల జైలుశిక్ష



**యస్ రాయవరం, నవంబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని అడ్డరోడ్డు ధన్యత హీరో షోరూంలో జరిగిన దొంగతనం కేసులో ముద్దాయికి రెండేళ్ళు జైలు శిక్ష, ఐదువేలు రూపాయలు జరిమానా కోర్టు విధించినట్లు స్థానిక యస్ ఐ పి ప్రసాదరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం యస్ ఐ ప్రసాదరావు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఏడాది జూన్ 15 అడ్డురోడ్డులోని ధన్యత హీరో షోరూంలో అర్ధరాత్రి దొంగతనం జరిగిందన్నారు. జిల్లా యస్పీ వారి ఆదేశాల మేరకు నక్కపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ అప్పన్న సూచనల మేరకు కేసు ధర్యాప్తు చేశామన్నారు. నిందితుడు యలమంచిలికి చెందిన కొఠారు దుర్గసాయిగా గుర్తించామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో స్పీడ్ ట్రయల్ ద్వారా కోర్టులో ప్రవేశపెట్టామని, సాక్షు లు ముద్దాయికి వ్యతిరేకంగా సకాలంలో సాక్ష్యం చెప్పడంతో సదరు దుర్గాసాయికి రెండేళ్ళు సాధారణ జైలు శిక్షతో పాటు ఐదువేలు అపరాధ రుసుము విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఆయన తెలిపారు. కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె జ్యోతి సుధ వాదనలు గట్టిగా వినిపించడంతో ముద్దాయికి శిక్ష పడినట్లు యస్ ఐ తెలిపారు.

